1
# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
## నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | ఫిబ్రవరి 28, 2024 | www.navatelangana.com

## విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని నిజామాబాద్ డీఈ శ్రీనివాస్ అన్నారు. పవర్ హౌస్‌లోని సమావేశగదిలో డివిజన్ స్థాయి సమావేశం ఏడీఈలు, ఏఈలు, ఓఎం స్టాప్ ఫోర్‌మెన్స్ సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్ మెన్‌లు, జూనియర్ లైన్ మెన్‌లతో నిజామాబాద్ డివిజన్ ఇంజినీర్ శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. వారి పరిధిలో 11కేవీ లీడర్స్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ సరి చేసుకోవాల్సిందిగా సూచించారు. రబీ సీజన్ కావడంతో పంట పొలాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసి పంటలను కాపాడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. పండుగలు, పరీక్షలు ఉన్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం రానీయొద్దని అన్నారు. ఈ సమావేశంలో ఏడీఈలు చంద్రశేఖర్, తోట రాజశేఖర్, వీరేశం, ఎం.అశోక్, సుహాసిని, ఏఈలు జాకీర్ అలీ, నగేష్, డి.శ్రీనివాస్, నగశివాణి, శ్రీ విద్యా, గంగశేకర్, గయస్ అహ్మద్, ఎండి.రపోఫ్, రామ్ సింగ్, అన్నయ్య, బల్ల శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీనివాస్, గోపి ఓఎం పాల్గొన్నారు.

## శ్రీ కాలభైరవ స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయవాదులు

**నవతెలంగాణ-రామారెడ్డి**


ఆలయంలో న్యాయవాదుల పూజలు

మండలంలోని ఇసన్నపల్లి (రామారెడ్డి)లో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయాన్ని మంగళవారం హైకోర్టు న్యాయవాదులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారికి శాలువాతో సన్మానించి, స్వామి వారి జ్ఞాపకను, తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శించుకున్న వారిలో ప్రభుత్వ డిఎస్‌జిఐ ప్రవీణ్ కుమార్, స్టాండ్ కౌన్సిల్ ఈడి రామకష్టారెడ్డి, న్యాయవాదులు చలపతిరావు, కరుణాసాగర్ ఉన్నారు. వారి వెంట బిజెపి నాయకులు అంబాయి దుర్గా దాసు, పందుల గోపి, పూర్ణచందర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బీడీ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

- బీడీ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్‌కు బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) వినతి

**నవతెలంగాణ-కంఠేశ్వర్**


బీడీ మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్‌కు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బీడీ కార్మికుల కూలిరేట్ల ఒప్పందం ఎప్రిల్ నెలతో ముగుస్తున్నందున.. కార్మికులకు కూలి రేట్లు పెంచాలని బీడీ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్‌కు బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రమ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బీడీ మ్యానుఫాక్చర్స్ అసోసియేషన్‌కు మంగళవారం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

వివరాలు మెయిన్‌లో..

## 2న 10,000 మంది మహిళలకు స్వీయరక్షణ శిక్షణ


జడ్జీకి స్వాగతం పలుకుతున్న సీపీ


శిక్షణ పొందుతున్న మహిళలు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

వచ్చే నెల 2వ తేదీనా 10,000 మంది మహిళలకు స్వీయ రక్షణకు శిక్షణా కార్యక్రమంలో భాగంగా ముందస్తుగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా జడ్జి సునీత కుంచాల ప్రారంభించారు. మార్చ్ 2న గిరిరాజ్ కాలేజీ, నిజామాబాద్ యందు జరిగే ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్సు కోసం, 10000 మంది మహిళలతో తైక్వాండో ద్వారా మహిళలకు ఆత్మరక్షణకోసం క్షుణ్ణంగా తెలియజేయనున్నట్టు తెలిపారు. కావున మార్చ్ 2న మహిళా సోదరిమణులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సంగెనివార్, నిజామాబాద్ ఎసిపిఎల్ రాజావెంకటరెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్స్ రమేష్ తైక్వాండో కార్యదర్శి కె. మనోజ్ కుమార్, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- సర్వం సిద్ధం

**నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ**


ఫైల్‌ఫొటో

నేటి (బుధవారం) నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ నెల 28వ తేదీ నుంచి మార్చి నెల 19వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి.

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 57 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్ తెలిపారు. 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 2 ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు, 2 సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలు, 6 మోడల్ జూనియర్ కళాశాలలు, 2 మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, ఒక బీసీ సంక్షమ జూనియర్ కళాశాల, 26 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, ఒక ప్రభుత్వ ఉన్నత పాటశాల, ఒక ప్రైవేట్ పాఠశాల పరీక్షల నిర్వహణ కోసం ఉపయోగిస్తున్న మని తెలిపారు.

జిల్లాలో మొత్తం 35,346 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. వీరిలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 14,965 మంది, 2,399 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరు కానున్నారని అన్నారు. రెండవ సంవత్సరం రెగ్యులర్ జనరల్ విద్యార్థులు13,986 మంది, ప్రైవేట్ 1,804 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం ఒకేషనల్ రెగ్యులర్ 1,999 మంది విద్యార్థులు, ప్రైవేట్ 193 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలిపారు. మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 17,364 కాగా రెండవ సంవత్సరం విద్యార్థులు 17,982 మంది ఉన్నారని తెలిపారు.

**నిమిషం నిబంధన అమలు**

నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రం లోకి విద్యార్థులకు అనుమతి ఉండదని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్ తెలిపారు. ఉదయం 8.30 గంటల వరకు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ లను, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ ను అనుమతించబోమని స్పష్టం చేశారు. ఇతర ఏ పత్రాలను, కాగితాలను కూడా అనుమతించబోమని అన్నారు. పరీక్షల నిర్వహణ లో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంట్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని అన్నారు.

**ఆన్‌లైన్‌లో సైతం హాల్‌టికెట్‌లు**

హాల్ టికెట్‌ల పంపిణీ విషయంలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకపోయినా ఆన్‌లైన్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావచ్చని తెలిపారు. ఈ హాల్ టికెట్ పైన ప్రిన్సిపాల్ సంతకం అవసరం లేదని అన్నారు. టి.ఎస్. బీ . ఐ.ఈ ఆన్లైన్ లో విద్యార్థులు హాల్ టికెట్ లు పొందవచ్చన్నారు.

### ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌ల సమావేశం


ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లతో మాట్లాడుతున్న డీఐఈవో

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఇంటర్ బోర్డ్ కమిషనర్ ఆదేశాలు, నిబంధనల మేరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు గాను ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రవికుమార్, రజీయుద్దిన్ అస్లాం, దేవరామ్ తెలిపారు. మంగళవారం జిల్లా ఇంటర్ విద్యా కార్యాలయంలో ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 28వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న ఇంటర్ పరీక్షల పర్యవేక్షణకు మూడు ఫ్లైయింగ్, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశమని అన్నారు. ఈ బృందాలు ప్రతిరోజు జిల్లాలోని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తారని అన్నారు. పరీక్ష కేంద్రంలోని విద్యార్థుల వద్ద ఎలాంటి చీటీలు లభించిన మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేయబడతాయని అన్నారు.

### ఇష్టారాజ్యంగా ఇంటర్మీడియట్ డ్యూటీలు..?

నేటి నుంచి ప్రారంభం కాబోతున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు పలువురు ఉపాధ్యాయులు డ్యూటీలు వేసుకున్నారు. ఎంఈవోతో సంబంధం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నేరుగా పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు.. తమకు అనుకూలంగా ఉన్న వారికి డ్యూటీలు వేసుకున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకోసం డబ్బులు వసూలు చేసినట్టు భోగట్ట.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

**నవతెలంగాణ-నిజాంసాగర్**


రికార్డులు తనిఖీ చేస్తున్న కాంప్లెక్స్ హెచ్‌ఎం

ఉపాధ్యా యులు సమయపాలన పాటించాలని కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు ఎన్ రామచందర్ సూచించారు. నిజాంసాగర్ కాంప్లెక్స్ పరిధిలోని మల్లూరు ప్రాథమిక పాఠశాల ను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యులు సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయుల హాజరు పట్టికను విద్యార్థుల అడ్మిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు . అడ్మిషన్ రిజిస్టర్ రాసే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పాఠశాలలోని అన్ని తరగతి గదులను పర్యవేక్షించి బ్లాక్ బోర్డ్‌ల పనితీరును పరిశీలించారు. అలాగే లైబ్రరీ పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని విద్యార్థులకు లైబ్రరీ పీరియడ్లో తప్పకుండా పుస్తకాలను ఇవ్వాలని ఇచ్చిన పుస్తకాలను రిజిస్టర్‌లో పొందుపరచాలని ఆయన సూచించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ లక్ష్మణ్, సీఆర్పీలు బి శ్రీధర్ కుమార్, పి నర్సింహులు ఉపాధ్యాయులు సంపత్ ,శ్రీవిద్య, మనీ ఉన్నారు.

# కాంగ్రెస్ అర్బన్‌కు పెద్దదిక్కు ఎవరో?

- ఎవరిని కలవాలో తెలియక కార్యకర్తల తికమక

**నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్**



రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ కార్యకర్తల్లో జోష్ వచ్చింది. అయితే నిజామాబాద్ అర్బన్‌కు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎవరో తెలియక స్థానిక కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో షబ్బీర్‌అలీ తన కామారెడ్డి నియోజకవర్గాన్ని వదిలి పార్టీ సూచన మేరకు నిజామాబాద్‌అర్బన్ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తదనంతరం ప్రభుత్వం ఆయనకు ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. అలాగే అర్బన్ నేత కాంగ్రెస్ సీనియర్ నాయకుడైన మహేష్ కుమార్ గౌడ్‌కి ఎమ్మెల్సీ పదవి వచ్చింది. అయితే ప్రస్తుతం పార్టీకి అర్బన్ ఇన్‌చార్జి లేకపోవడంతో కాంగ్రెస్ క్యాడర్, కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. అర్బన్ నుంచి పోటీ చేసిన షబ్బీర్ అలీ ఓడిపోవడం వలన తాత్కాలికంగా అతనే అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్నప్పటికీ.. తన సొంత నియోజకవర్గం కామారెడ్డిలో సైతం ఆయన సమయం కేటాయించాల్సి ఉంటుంది. దీంతో అటు వెళ్తారా..? ఇటు ఉంటారా అన్నది తేల్చాల్సి ఉంది.

రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తున్న సందర్భంగా మరి నిజామాబాద్ కు సంబంధించిన సుడా డైరెక్టర్లు గాని, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు తదితర పదవుల కోసం, ఇతర పనుల కోసం ఎవరిని కలవాలో తెలియక కార్యకర్తలు, నాయకులు సందిగ్దంలో పడ్డారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఉన్నట్లయితే వారి దగ్గరికి ఏమైనా పనులు ఉన్నట్లయితే వాళ్ల దగ్గరికి వెళ్లి మొరపెట్టుకోవచ్చు. కానీ ఇప్పుడు ఎవరి దగ్గరికి వెళ్లాలో తెలియక సతవతమవుతున్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం అర్బన్ నాయకుడు వస్తే అతని దగ్గరికి వెళ్లి సునాయాసంగా పనులు చేసుకోవచ్చని క్యాడర్ కార్యకర్తల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్


టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలు విడుదల..


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

**నవతెలంగాణ-బోధన్**

భారత స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో మంగళవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసి)లో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగనాథ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ పరీక్ష ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎస్ఎఫ్ఐ బోధన్ డివిజన్ కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ.. బబ్లింగ్ సిస్టం ద్వారా పరీక్షలకు హాజరయినపుడు కాంపిటేటీవ్ పరీక్షలను ఏ విధంగా ఎదుర్కోవాలో విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ప్రభుత్వ మధుమలాంచ ఉన్నత పాఠశాల, ఏరాజ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 165 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, రాజేశ్వర్, వెంకట్, కైరాన్, ఎస్ఎఫ్ఐ నాయకులు జయంత్, పవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల పక్కనే వైన్స్

- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- కొలత తీసి వందమీటర్‌లే అంటున్న ఎక్సైజ్ అధికారులు
- మండిపడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిసంఘాల నాయకులు

**నవతెలంగాణ-కామారెడ్డి**



ఆర్‌కే డిగ్రీ కాలేజీ సమీపంలో ఉన్న వైన్స్

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎక్సైజ్ శాఖ అధికారుల తీరు రోజురోజుకు వివాదాస్పదంగా మారుతుంది. కామారెడ్డి జిల్లాలో పలు గ్రామాలలో, కామారెడ్డి మున్సిపల్ కేంద్రంలో బెల్ట్ దుకాణాలు నడుస్తున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడడం లేదని వివిధ చోట్ల ప్రజాసంఘాల నాయకులు ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు గల ఎస్ ఆర్ 2, వైన్స్ పాఠశాలకు 60 మీటర్ల లోపే ఉందని, ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎస్ ఆర్ వైన్స్ కు 30 నుంచి 40 మీటర్‌ల లోపలే ఉన్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వైన్‌ల ఏర్పాటుకు ఎలా పర్మిషన్ ఇచ్చారని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు ప్రెస్‌మీట్‌లు పెడితే స్పందించిన ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం దుకాణాలు వైన్స్‌లోకి వచ్చే వాహనాలు ఆపే చోట నుండి కాకుండా లిక్కర్ అమ్మే కౌంటర్ నుండి గౌతమ్ మోడల్ స్కూల్ కార్యాలయం మెట్టు వరకు కొలిసి కొలతలు తీసి 100 మీటర్ల పైనే ఉన్నదని అనడం అస్యాస్పదంగా ఉందనీ పలువురు పేర్కొంటున్నారు. ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల వద్ద ఉన్న ఎస్సార్ వైన్స్ గురించి మాత్రమే గౌతమ్ మోడల్ స్కూల్ కార్యాలయం వరకు బస్సు వెళ్లదు. దీంతో పిల్లలు గౌతం మోడల్ స్కూల్ కాంప్లెక్స్ ముందే దిగి లోపలికి వెళ్ళవలసి ఉంటుంది. వైన్స్ ముందు నుండి గౌతమ్ మోడల్ స్కూల్ ముందు వరకు సుమారు 50 మీటర్ల నుండి 60 మీటర్ల వరకే ఉంటుంది. దీన్ని పరిగణలోకి తీసుకోకుండా మెట్ల నుంచి కొలవడం ఎక్సైజ్ శాఖ అధికారులకే చెల్లిందని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**ఆదాయం పెంచుకోవడమే ఎక్సైజ్ శాఖ లక్ష్యమా ?**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో అధికారుల తీరు అక్కడ చదవండి ఇక్కడ తాగండి అన్న చందంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఉదయం కళాశాలకు వచ్చి సాయంత్రం వైన్స్‌లో మందు తాగి ఇంటికి వెళ్లే విధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో వైన్స్ యజమానులు విద్యార్థులకు సూచనలు ఇస్తాన్నట్టుగా ఉందని, ఇప్పటికైనా అధికారులు శాఖ అధికారులు స్పందించి వాటిని అక్కడి నుంచి తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటివరకు ఎక్సైస్ శాఖ అధికారులు ఎలాంటి స్పందన లేదనీ విద్యార్థి సంఘాల నాయకుల పేర్కొంటున్నారు. పాఠశాలకు, కళాశాలకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులు బైకులపై తెచ్చిన, పాఠశాలకు సంబంధించిన బస్సులలో వచ్చిన గౌతమ్ మోడల్ స్కూల్ కొనసాగుతున్న కాంప్లెక్స్ ముందే ఆగవలసి ఉంటుంది.

### నిబంధనల మేరకే వైన్స్ ఉంది

**- కామారెడ్డి ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్**

ఎస్సార్ 2 వైన్స్ నిబంధనల ప్రకారం ఉందని అందుకే దానికి అనుమతి ఇచ్చాము. లేనిచో అతను మాపై కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. వైన్స్ కౌంటర్ నుండి గౌతమ్ మోడల్ స్కూల్ కార్యాలయం మెట్ల వరకు కొలత తీయగా.. 100 మీటర్ల దూరం ఉంది.

### అక్రమ కొలతలు

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్ కుమార్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్ ఆర్ వైన్సులు నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల పక్కన నడపడం నిబంధనలకు విరుద్ధమే. వాటికి నిర్వహణకు ఎక్సైజ్ శాఖ అధికారులు వంత పాడుతూ అక్రమ కొలతలు కొలుస్తూ 100 మీటర్ల దూరంలోనే ఉన్నాయని అనడం దారుణం. పాఠశాల, కళాశాల పరిధి నుండి కొలతలు తీసుకోవాలి. ఇక్కడ ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ మెట్ల నుండి ఆమెట్ల వరకు కొలతలు తీయడం అక్రమ కొలతలే. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆ వైన్స్‌లను అక్కడి నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలి.

### స్కూల్ సమీపంలో వైన్స్‌లు.. విరుద్ధం

**- వియం.విఠల్**



జిల్లా కేంద్రంలో ఉన్న మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఎస్సార్ 2 వైన్స్ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలకు 100 మీటర్ల పరిధిలోపు ఏర్పాటు చేయడం సిగ్గుచేటు. ఒక పక్కన మున్సిపల్ కార్యాలయం మరో పక్కన సూపర్ మార్కెట్ పాఠశాలలు ఉన్నా కూడా ప్రభుత్వ అధికారులు మామూలకు అలవాటు పడి వైన్స్ పర్మిషన్ ఇచ్చారు. నిజాంసాగర్ రోడ్‌లో ఎస్సార్ వైన్స్ ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు దగ్గరగా ఉంది. మద్యం సేవించి రోడ్డు పైకి రావడం వలన విద్యార్థులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## షాట్ సర్క్యూట్‌తో గుడిసె, ఇళ్లు దగ్ధం

**రూ.12 లక్షల ఆస్తినష్టం..?**

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**


పూర్తిగా దగ్ధమైన గుడిసె..

ఇందల్‌వాయి మండలంలోని లోలం గ్రామంలో మంగళవారం ఉదయం వేకువజామున జరిగిన అగ్ని ప్రమాదంలో సున్నం సత్తెమ్మ, సున్నం భూమయ్య, కందాల ప్రశాంత్‌కి చెందిన రెండు గుడిసెలు, ఒక నివాసపు ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. దిని ఆస్తి నష్టం దాదాపు రూ.12 లక్షల వరకు ఉంటుందని ఒక అంచనా.. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లోలం గ్రామంలో ఉదయం వేకువజామున ఒక పూరి గుడిసెలో ఉన్న విద్యుత్ షాట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో ఉన్న ఒక లక్షా రూపాయల నగదు, బంగారం, వెండి, వస్తువులు, ఇతరత్ర అగ్నికి ఆహుతి అయ్యాయి. సున్నంగంగాధర్, సున్నం భూమయ్య, ఇద్దరు అన్నదమ్ములు ఒక పెద్ద పూరి గుడిసెలో వేర్వేరుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్నారు. ప్రమాద వశాత్తూ విద్యుత్ షాట్ షార్క్యుట్‌తో ఒక దేగ్గర అగ్ని తగిలి కొద్ది నిమిషాల్లోనే గుడిసె మొత్తానికి పాకింది. గత రెండు మూడు నెలల క్రితమే తమ కుమారుడి వివాహం చేయడంతో గుడిసెలో ఉన్న ఫర్నిచర్, బియ్యం, బట్టలు, డబ్బులు ఇతరత్రా వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణప్రాయం తప్పింది. గన్నారంలోని ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదపులోకి తీసుకొచ్చారు.

## మహిళ దారుణహత్య

**నవతెలంగాణ-బిచ్కుంద**

బిచ్కుంద మండలంలోని బండ రేంజల్ గ్రామంలో గంట బాలవ్వ (50) హత్యకు గురైయ్యారు. గత కొంతకాలంగా ఇంట్లో ఒంటరిగా ఉంటోంది. మంగళవారం బాలవ్వ ఇంట్లో నుంచి దుర్గంధం వస్తుండడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న బాన్సువాడ డిఎస్ పి సత్యనారాయణ, బిచ్కుంద సీఐ జగడం నరేశ్, ఎస్సై మోహన్‌రెడ్డి మృతి చెందిన మహిళ గంట బాలవ్వగా గుర్తించి తలపై రక్తపు గాయాలు ఉండడంతో విచారణ చేపట్టారు. బాలవ్వ కూతురు శ్రీకాంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అనుమానంతో బండ రేంజల్ గ్రామానికి చెందిన గోడ గంగారం ను అదుపులో తీసుకున్నట్లు సిఐ జగడం నరేష్ తెలిపారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**నవతెలంగాణ-కామారెడ్డి**

ఫ్యాన్‌కు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డట్టు ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. అల్వాల హరి ప్రసాద్ (40) ఫార్మసిస్ట్ గా పని చేస్తాడు. ఆయనకు 2013లో దివ్యభారతితో వివాహం కాగా, వీరికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. భార్యాభర్తల మధ్య చిన్నచిన్న గొడవలు రావడం వల్ల భార్య దివ్య భారతి ఇతనితో దూరంగా ఉంటుంది. భార్యా పిల్లలు దూరంగా ఉండటం వల్ల మానసికంగా బాధతో క్షణికావేశంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు మృతుడి తండ్రి దత్తాత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినుట్ట తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
బుధవారం | ఫిబ్రవరి 28, 2024 | www.navatelangana.com



## ఉపాధి పనులు పరిశీలన


పనులను పరిశీలిస్తున దృశ్యం

**నవతెలంగాణ-జక్రాన్‌పల్లి**
మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సతీష్ కుమార్ మంగళవారం పరిశీలించారు. మండలంలోని కలిగోటు చింతలూరు చందా మీయాబాగ్ గ్రామాలలో ఉపాధి హామీలో పళ్ళతోటల పెంపకాలను సీసీటీలను పరిశీలించారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు సాయం


బాధితులకు సాయం చేస్తున్న నాయకులు

**నవతెలంగాణ-మోపాల్**
లోలం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు గుడిసెలు ఒక ఇల్లు దగ్ధమైన, సత్తెమ్మ, భూమయ్య, ప్రశాంత్ కుటుంబాలకు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బున్నే రవీందర్, కాంగ్రెస్ నాయకుడు రఘు పటేల్‌తో కలిసి బియ్యం, బట్టలు, కొంత నగదు సాయాన్ని మంగళవారం అందించారు. ఈ సందర్భంగా బున్నే రవీందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో మాట్లాడి ఇల్లు వచ్చే విధంగా చూస్తామని, ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయం అందే విధంగా చూస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాయికుమార్ మరియు ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ రవి, సుధాకర్ పాల్గొన్నారు.

## ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

- రైల్వే ఎస్సై సాయి రెడ్డి

**నవతెలంగాణ-కంఠేశ్వర్**
వేసవి కాలం ప్రారంభం అయినందున చోరీలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి రైల్లో ప్రయాణించే ప్రయాణికులు, వారితో వచ్చే వారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని నిజామాబాద్ రైల్వే ఎస్సై సాయి రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలియజేశారు. భోగిలో కిటికీల వద్ద కూర్చున్నపుడు మెడలోని బంగారు చైన్‌లు ఇతరులకు కనిపించే విధంగా ఉంచొద్దని పేర్కొన్నారు. బ్యాగులో విలువైన బంగారం వస్తువులు డబ్బులు ఉంచొద్దని తెలిపారు. ఫోన్ లు ఛార్జింగ్ పెట్టి పడుకోవద్దని ట్రైన్ ఆగి కదులుతున్నప్పుడు మీరు వాష్ రూమ్ ల వద్ద ఉండొద్దని పేర్కొన్నారు. అడ వారిని ఎవరైనా ఇబ్బంది పెట్టినా వస్తువులు పోయినా వెంటనే 139కి ఫోన్ చేయాలన్నారు లేదంటే సంబంధిత రైల్వే ఎస్సై నిజామాబాద్ 87126-58591 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

## రోడ్లపై ధాన్యం ఆరబొయొద్దు : ఎస్ఐ

**నవతెలంగాణ-ముప్కాల్**
రోడ్లపైన ధాన్యం అరబోయకూడదని ముప్కాల్ పోలీస్ శాఖ మండల ప్రజలకు మంగళవారం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా ఎస్ఐ భాస్కరా చారి మాట్లాడుతూ.. ప్రధాన రోడ్లపై ధాన్యం అరబోయడంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ మధ్యకాలంలో మండల ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రతాపై అవగాహన కార్యక్రమాలు చేపట్టిన వినకుండా రైతులు రోడ్లపై ధాన్యాలు అరబోస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇకమీదట రైతులు రోడ్లపైన ఎలాంటి ధాన్యాలు అరబోసిన అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ భాస్కరా చారి హెచ్చరించారు..

## హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలపై చర్యలు తీసుకోవాలి

యుఎస్ఎఫ్ఐ

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**
హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలపై చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంజయ్ తలారే అన్నారు. మంగళవారం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రఘురాజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫీజులు కడితేనే హాల్ టికెట్ ఇస్తామని వేధింపులకు గురి చేస్తున్న ప్రైవేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ల్యాబ్ ఫీ, కాలేజ్ డే అంటూ బలవంతంగా విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. అధికారులు స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యార్థులకు ఇబ్బందులకు గురిచేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. లేకుంటే ఆ కళాశాల ముందు ధర్నాలు, ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంగేష్ , జిల్లా ఉపాధ్యక్షులు దత్త హరి పాల్గొన్నారు.

## ఖిల్లా డిచ్‌పల్లి సొసైటీ చైర్మన్‌గా రాంచందర్ గౌడ్ ఎన్నిక


నియామకపత్రాన్ని అందుకుంటున్న రామచందర్‌గౌడ్

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**
ఖిల్లా డిచ్‌పల్లి సహకార సొసైటీ చైర్మన్‌గా డిచ్ పల్లి మండలం లోని యానంపల్లి గ్రామానికి చెందిన ఎం. రామచందర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత నెల 7న సహకార సొసైటి చైర్మన్‌గా ఉన్న గజవాడ జైపాల్ తన పదవికి రాజీనామా చేయడంతో ఎన్నిక అని వార్యమైందన్నారు. చైర్మన్ కోసం డైరెక్టర్ రామచందర్ ఒక్కరే నామినేషన్ వేశారు. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సహకార సొసైటీ ఎన్నికల అధికారి సత్యనారాయణ రావు ప్రకటించారు. అనంతరం రామచందర్ గౌడ్ కు నియామక పత్రం అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాంచందర్ గౌడ్ మాట్లాడుతూ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, సహకార సంఘ అభివృద్ధికి పాలకమండలి, అధికారుల సహాయ సహకారాలతో ప్రగతి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచుతూ రుణాలు అందజేస్తామన్నారు. డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, మిత్రులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, వైస్ చైర్మన్ కుమ్మరి చిన్న గంగారం, సొసైటీ సీఈవో కిషన్, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు కంచెటి గంగాధర్ పొలసాని శ్రీనివాస్, బూస సుదర్శన్, ఏజి దాస్, డాక్టర్ షాదుల్లా, న్యాస రాజేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

## పందులకు స్వైన్ ఫ్లూ టీకాలు


పందులకు టీకాలు వేస్తున్న వైద్యులు

**నవతెలంగాణ-ఆర్మూర్**
పట్టణ వెటర్నరీ హాస్పిటల్ పరిధిలోని పందులకు స్వైన్ ఫ్లూ టీకాల కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కొన్ని రకాల వ్యాధులు పందుల నుండి మనుషులకు సంక్రమించే అవకాశం ఉన్నందున వాటి ఆరోగ్యరీత్యా ప్రభుత్వం ఈ స్వైన్ ఫ్లూ ఉచిత టీకాలను పంపిణీ చేయడం జరిగిందని, 98 పందులకు టీకాలు ఇవ్వడం జరిగిందని అసిస్టెంట్ డైరెక్టర్ జియావుద్దీన్ తెలిపారు. పాడి రైతుల సౌకర్యార్థం నిజామాబాద్‌లోని వ్యాధి నిర్ధారణ కేంద్రం నుండి అసిస్టెంట్ డైరెక్టర్ వచ్చి పశువుల నుండి వివిధ రకాల వ్యాధుల నిర్ధారణ కొరకు రక్తం నమూనాలను సేకరించారని అసిస్టెంట్ డైరెక్టర్ బస్వరెడ్డి తెలిపారు కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రోజా శ్రీ, పవన్, మల్లేష్, పందుల యజమానులు పాల్గొన్నారు.

# శోధిస్తే.. అద్భుతాలు సాధ్యమే

- నేడు జాతీయ సైన్స్ దినోత్సవం

**నవతెలంగాణ-ఆర్మూర్**
విద్యుత్ బల్బ్ నుంచి చేతిలో ఇమిడిపోయిన సెల్‌ఫోన్ వరకు ప్రతిదీ శాస్త్రవేత్తల నిరంతర పరిశోధనల ఫలితంగానే మనకు అందుబాటులోకి వచ్చాయి.. నిత్యజీవితంలో సైన్స్ ఉపయోగం అంతా ఇంతా కాదు.. మనం వాడే ప్రతి వస్తువు పరిశోధనల ఫలితమే ఎన్నో ఏళ్ల తరబడి ఎందరో శాస్త్రవేత్తలు శోధించి సాధించిన ఫలాలను మనం అనుభవిస్తున్నాం. ప్రఖ్యాత భారత భౌతిక శాస్త్రవేత్త సివిరామన్ 19 28 ఫిబ్రవరి 28 రామన్ ఎఫెక్ట్ వెలుగులోకి వచ్చిన సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు.
సముద్రపు నీటిపై సూర్యకాంతి పడినప్పుడు ఆ కాంతిలోని నీలా రంగు ఎక్కువగా పరిక్షేపం చెంది మన కంటికి చేరడం వల్లనే సముద్రం నీలిరంగులో కనిపిస్తుందని భౌతిక శాస్త్రవేత్త సివి.రామన్ సిద్ధాంతీకరించాడు. ఇలా ద్రవాలపై పడిన కాంతి కిరణాలు ఎలా పరిక్షేపం చెందుతాయో తెలిపే పరిశోధన ఫలితాన్ని సివి రామన్ ఎఫెక్ట్ గా నేషనల్ సైన్స్‌డే గా నిర్వహిస్తున్నారు.

**కలాం ఆలోచనల నుంచి పుట్టినదే ఇన్‌స్పైర్**
దేశంలో శాస్త్రవేత్తల కొరత తీవ్రంగా ఉన్న తరుణంలో అబ్దుల్ కలాం తీవ్రంగా ఆలోచించారు. శాస్త్రవేత్తల కొరత తీర్చడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని పరిశోధనలు ప్రారంభం కావలసింది విశ్వవిద్యాలయాల్లో కాదని పాఠశాల స్థాయి నుంచే అడుగులు పడాలని భావించారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఇన్‌స్పైర్ కార్యక్రమాల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ తమ మేధస్సుకు పదును పెడుతున్నారు. ప్రతి సంవత్సరం పాఠశాల స్థాయిలో మండల జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొంటున్నారు.



**ఆచరణలో ఇన్‌స్పైర్ లక్ష్యం..**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రయోగాలపై అవగాహన కల్పించేందుకు అవసరమైన సామాగ్రి కొనుగోలు నిమిత్తం ప్రతి సంవత్సరం నిధులు విడుదలవుతాయి. కొన్ని పాఠశాలల్లో ఉలాంటి సామాగ్రి కొనుగోలు చేయకుండానే బిల్లులు పెట్టుకొని నిధులు సహ చేస్తున్నారన్న ఆరోపణలు గతంలో వెల్లువెత్తాయి. దీంతో ఇన్‌స్పైర్స్ లక్ష్యం నెరవేరడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు..

**ప్రయోగాలతో బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు..**




మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ స్వగ్రామానికి చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పసుపుల రఘునాథ్ గత కొన్ని సంవత్సరాల నుండి సైన్స్ ఫెయిర్‌లో పిల్లలతో వివిధ రకాల ప్రయోగాలను తయారు చేయించి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. వారికి ఆయన గైడుగా వ్యవహరిస్తున్నారు. కఠినమైన పాఠ్యాంశాలను సులువుగా బోధించి విద్యార్థులకు సదా గుర్తుండేలా బోధిస్తున్నాడు. నూతన ఆలూరు మండలంలోని రామచంద్రపల్లి, ఆర్మూర్ మండలంలోని సుర్బిర్యాల, లక్కోరా, ప్రస్తుతం వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ గ్రామంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రఘునాథ్ విద్యార్థుల భవితకు పాటుపడుతున్నాడు. మండల, జిల్లా రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో ప్రయోగాలు చేయిస్తూ ప్రశంసలు పొందుతున్నారు. 2018 సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అప్పటి కలెక్టర్ క్రిష్టినా, అప్పటి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రావులతో సన్మానం పొందారు.

**విద్యార్థుల భవితకు బాటలు..**
జీవితానికి విద్యార్థి దశ కీలకం. విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే ఉపాధ్యాయులు సంతోషిస్తారు. విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పి ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నాను..

**పసుపుల రఘునాథ్, ఉపాధ్యాయుడు అంక్సాపూర్.**

# అన్నివర్గాల అభివృద్ధి కోసం మోడీ కృషి

- భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ
- కొమురం భీం విజయ సంకల్ప యాత్రకు ఘన స్వాగతం


మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**
దేశంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో కృషి చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. బిజెపి తలపెట్టిన కొమురం భీమ్ విజయ సంకల్ప యాత్ర మంగళవారం జగిత్యాల జిల్లా నుండి నిజామాబాద్ జిల్లాలో ప్రవేశించింది. జిల్లా సరిహద్దులోని గండి హనుమాన్ ఆలయం వద్ద సంకల్ప యాత్రకు బీజేపీ శ్రేణులు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మాట్లాడుతూ.....2047 కల్లా ప్రపంచ దేశాల్లో అభివృద్ధి చెందిన మొట్టమొదటి దేశంగా భారత్ ను నిలపాలనే సంకల్పంతో ప్రధాని నరేంద్ర మోడీ విశేష కృషి చేస్తున్నారన్నారు. కరోనా మహమ్మారిని తరిమేందుకు దేశంలోనే వ్యాక్సిన్లను తయారు చేయించి ఉచితంగా 140 కోట్ల భారత జనాభా అందించిన ఘనత మోడీదని అన్నారు. కరోనా మహమ్మారితో కుదేలైన పేదల బతుకులను గాడిన పెట్టేందుకు గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద ఉచిత రేషన్ అందించిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు. ఈ పథకం మరో ఐదేళ్లపాటు కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలో 10 కోట్ల మంది మహిళలకు గ్యాస్ కనెక్షన్లు, 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్న గొప్ప నాయకుడు అన్నారు. రైతులకు సంవత్సరానికి 18 వేల నుండి 25 వేల వరకు సబ్సిడీ కింద సహకారం కేంద్రం అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ పసుపు బోర్డుతోనే రైతులకు ప్రస్తుతం మార్కెట్లో 14 వేల వరకు ధర లభిస్తుందని, వచ్చే సంవత్సరంలోగా పసుపు ధరను 20వేలు దాటిస్తామన్నారు. బిజెపి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, పార్లమెంటు నియోజక వర్గ ఇంచార్జి గద్దె భూమన్న, పల్లె గంగారెడ్డి తదితరులు సంకల్ప యాత్రకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో బిజెపి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ ఆలోచనలు
# విజ్ఞానం, వివేకం పెంపొందిస్తాయి

- సబ్ ఇన్‌స్పెక్టర్ జి. రమేష్



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**నవతెలంగాణ-సిరికొండ**
శాస్త్రీయ ఆలోచనలు విజ్ఞానం, వివేకం పెంపొందిస్తాయని, ఆధునిక ప్రపంచంలో శాస్త్ర సాంకేతికత ప్రతిదీ సైన్స్‌తో ముడిపడి ఉన్నాయని సబ్ ఇన్‌స్పెక్టర్ జి. రమేష్ అన్నారు. నేడు జాతీయ సైన్స్ దినోత్సవం (ఫిబ్రవరి 28) పురస్కరించుకొని సత్యశోధక్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 'శాస్త్రీయ విజ్ఞాన ప్రదర్శన'కు సిరికొండ సబ్ ఇన్‌స్పెక్టర్ జి. రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు మొదటగా ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త నోబెల్ అవార్డు గ్రహీత సి.వి. రామన్ చిత్ర పటానికి ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య తో కలిసి పూలమాలనలంకరించి నివాళులర్పించారు. అనంతరం విజ్ఞాన ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎస్ఐ. మాట్లాడుతూ విద్యార్థులలో నిగూఢమైన ప్రతిభను వెలికి వేయడానికి, వినూత్న ఆలోచనలను రేకెత్తించడంలో సైన్స్ పాత్ర ప్రధానమైనదని అన్నారు. సైన్స్ అంటేనే ప్రయోగాత్మకంగా రుజువు ఫలితం ఆమోదయోగ్యమవుతేనే అంగీకరించబడుతుందన్నారు. మూఢనమ్మకాలు, సాంఘిక దురచారాలు, అశాస్త్రీయత భావాలను రూపమాపడంలో విద్యావంతుల పాత్ర కీలకమన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ నమూనాలు, వినూత్న పరికరాలు, ప్రత్యేకించి వ్యవసాయ ఆధారిత పనిముట్ల సాధనాలు ఎంతగానో ఆకర్షణీయంగా ఉన్నాయని తెలిపారు. రేపటి సమాజ నిర్మాణంలో భాగస్వాములైన నేటి బాలలను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యంను ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, ఉపన్యాసం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# సెపక్ తక్రా రాష్ట్ర జట్లకు జిల్లా క్రీడాకారులు



మాట్లాడుతున్న సంజీవరెడ్డి

**నవతెలంగాణ -మోపాల్**
ఈ నెల 24, 25 తేదీలలో నల్గొండ లోని ఎన్జీ మైదానంలో జరిగిన తొమ్మిదవ సెపక్ తక్రా రాష్ట్రస్థాయి జూనియర్ బాల బాలికల టోర్నమెంట్లో జిల్లా జట్లు పథకాలు సాధించి రాష్ట్ర జట్టుకు జిల్లానుండి ఆరుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాదరి సంజీవరెడ్డి తెలిపారు. సబ్ జూనియర్ బాలికల విభాగంలో పి,లాస్య ప్రియ, ఎం మన్విత, బి,లాస్య శ్రీ రిషిత ముగ్గురు ఎంపిక కాగా, జూనియర్ బాలికల విభాగంలో పి శ్రీజ, పి, శ్రీష్ట ఎంపిక కాగా, జూనియర్ బాలుర విభాగంలో బి, ఉదయ్ కుమార్ ఎంపికయ్యారు. వీరు మార్చ్ 26 నుండి 30 వరకు కర్ణాటక లోని ధవనగిరిలో జరిగే ఛాంపెయిన్ షిప్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర జట్టు కు ఎంపికైన క్రీడాకారులకు జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్షులు కేశ వేణు, ఉపాధ్యక్షులు దీపిక, ల్యాబ్ గంగారెడ్డి, ఆర్గనైజషన్ సెక్రెటరీ చామ కూర భాగరెడ్డి, సంయుక్త కార్యదర్శి-మీసాల ప్రశాంత్ కుమార్, గణేష్ అభినందనలు తెలిపారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఈగ సంజీవ రెడ్డి, బొబ్బిలి నర్సయ్య, ఒలింపిక్ చైర్మన్ అంద్యాల లింగయ్య,బాస్కెట్ బాల్ రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, క్రీడాసంఘాల బాధ్యులు అభినందనలు తెలిపారు.

## గణిత ఫోరం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక


కృష్ణ


అశోక్

**నవతెలంగాణ-ఆర్మూర్**
తెలంగాణ గణిత ఫోరం జిల్లానూతన కార్యవర్గంజిల్లా కేంద్రం లోని హరిచరణ్ మార్వాడి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లాలోని గణిత ఉపాధ్యాయులు సమావేశమై తెలంగాణ గణిత ఫోరం నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గత నెలలో డిచ్‌పల్లి మండలంలోని తెలంగాణ యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పరీక్షలు విజయవంతంగా పూర్తి చేసిన గత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఘనంగా సన్మానించినట్లు అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి గంట అశోక్ తెలిపారు. రాష్ట్ర కౌన్సిలర్ ఎన్నికల అధికారి శ్రీనివాస్ రానున్న రెండు సంవత్సరాల కాలానికి గాను జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కే. కాంతారావు, కోశాధికారిగా లికిషోర్ కుమార్, ఉపాధ్యక్షులుగా దేవరాజు(ఆర్మూర్), జయసాగర్-నిజామాబాద్), రమేశ్ (నవీపెట్). నవీన్ రెడ్డి (మోర్తాడ్), మైఖేల్(నందిపెట్), మహిళా ఉపాధక్షులుగా కవిత (ఆర్మూర్), సంయుక్త కార్యదర్శిగా పరమేశ్వర్ (బోధన్), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గోపాలకృష్ణ (నిజామాబాద్), మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శైలజ(ఆర్మూర్), ప్రచార కార్యదర్శిగా రమేశ్ (బోధన్), సాంకేతిక కార్యదర్శిగా నారాయణ, సాంస్కృతిక కార్యదర్శిగా రాధ ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీని గణిత ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలోని గణిత ఉపాధ్యాయులు సమస్యల సాధనలో ముందుంటారని విద్యార్థులకు గణిత జ్ఞానాన్ని అదే విధంగా తెలంగాణ గణిత ఫోరం పనిచేస్తుందని తెలిపారు.

## ఆజాద్ చంద్రశేఖర్ స్ఫూర్తితో పోరాడాలి

**నవతెలంగాణ-ఆర్మూర్**
పిడిఎస్యు, పి వై ఎల్ ల ఆధ్వర్యంలో ఆజాద్ చంద్రశేఖర్ 90 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్. మాట్లాడుతూ ఆంగ్లేయులకు వ్యతి రేకంగా జరిగిన పోరాటంలో భగత్ సింగ్, రాజ్‌గురు, పండిత రామ్ ప్రసాద్‌లతో కలిసి పనిచేశారని, వీరి నాయకత్వంలో ఏర్పడి న హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌కు ఆజాద్ ముఖ్య వ్యూహకర్తగా పనిచేశారని అన్నారు. 27 ఏండ్ల వయసులో దేశ ప్రజల స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలు కోసం విదేశీ దోపిడీ వ్యతిరేకంగా తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరుడు చంద్రశేఖర్ ఆజాద్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపు నిచ్చారు.. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి రవి నాయకులు నజీర్ ఆఫజల్ సంజయ్ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు ఎల్ అనిల్, డి నిఖిల్ నాయకులు పాల్గొన్నారు.

## విజయ సాయి జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

**నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ**
విజయ సాయి జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్, టీఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జ్ మహేష్ రెడ్డి అన్నారు. విజయ సాయి, షిర్డీ సాయి జూనియర్ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు మంచి సందేశం ఇవ్వాల్సిన కర్సాపాండెట్ సుబ్బారావు వికృత చేష్టలతో డ్యాన్సులు చేస్తు విద్యార్థులకు తప్పుడు దారి పట్టిస్తున్న విజయ సాయి, షిర్డీ సాయి జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రఘురాజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ సాయి, షిర్డీ సాయి జూనియర్ కళాశాల వార్షికోత్సవ దినోత్సవం రోజు కరస్పాండెంట్ సుబ్బారావు పాటలపై డ్యాన్స్ చేస్తూ విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్న విజయసాయి, షిరిడి సాయి జూనియర్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థి సంఘాలుగా ఆ కళాశాల ముందట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## జాబ్‌స్కిల్స్‌పై అవగాహన



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్

**నవతెలంగాణ-బిచ్కుంద**

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసి ఆధ్వర్యంలో ప్రోమైండ్స్ వారి కమ్యూనికేషన్ స్కిల్స్ వక్త గంగాధర్ డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు ఉద్యోగ సాధన నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై మంగళవారం అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు జాబ్ రెడ్డి స్కిల్స్‌పై అవగాహన కల్పించడం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు ఉన్నారు.

## ధర్మారెడ్డి గ్రామపంచాయతీ రికార్డులు తనిఖీ



తనిఖీ చేస్తున్న ఎంపీఓ శ్రీనివాస్

**నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్**

మండలంలోని ధర్మారెడ్డి గ్రామపంచాయతీ రికార్డులను ఎంపీఓ శ్రీనివాస్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 100శాతం పన్నులు వసూలు చేయాలన్నారు. అదేవిధంగా గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణను ఆదేశించారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**నవతెలంగాణ-కామారెడ్డి**

ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక కొత్త బస్టాండ్ నుంచి ఇందిరాగాంధీ స్టేడియం వరకు కొనసాగిన 2కె నడకను కలెక్టర్ ప్రారంభించారు. ఈ 2కె నడకలో వివిధ బ్యాంకు ఉద్యోగులు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ స్టేడియం ఆవరణలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని, తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. బ్యాంకులు కల్పిస్తున్న వివిధ పొదుపు పథకాలు, చక్రవడ్డీ, రుణ సౌకర్యాలు, బ్యాంకు సేవలు, డిజిటల్ లావాదేవీలు, సైబర్ క్రైమ్ (ఆర్థిక నేరాల) బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ దిశగా ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ భార్గవ్ సుధీర్, జాయింట్ మండల లెవెల్ బ్యాంకర్ల కమిటీ కన్వీనర్ రవికుమార్, ప్రోగ్రాం అధికారులు చంద్రశేఖర్ గౌడ్, వెంకటేశ్వర్లు, ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, తెలంగాణా గ్రామీణ బ్యాంక్, డిసిసిబి, ఆర్థిక అక్షరాస్యత కోఆర్డినేటర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.



2కె నడకలో పాల్గొన్న పలువురు

## నివాసపు ఇల్లు దగ్ధం



దగ్ధమైన ఇల్లు పరిశీలిస్తున్న అధికారులు

**నవతెలంగాణ-నిజాంసాగర్**

మండలంలోని మాగి గ్రామంలో నివాసపు ఇల్లు దగ్ధమైంది. మామిళ్ళ రామవ్వ నివాసపు ఇల్లు మంగళవారం తెల్లవారు జామున మంటలు అంటుకుని పూర్తిగా కాలిపోయింది. మంటలను గమనించిన కుటుంబీకులు మంటలను ఆర్పడానికి ఎంతగా ప్రయత్నించినా అదుపులోకి రాలేదు. ఈ ప్రమాదంలో ఇంట్లోని మొత్తం సరుకులు, బియ్యం సైతం కాలిపోయాయని వారు తెలిపారు. సమాచారం అందుకున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చందూరి అంజయ్య ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. సుమారు లక్ష పదివేల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని ఆయన తెలిపారు.

## సోనియా శంకర్ ఫౌండేషన్‌కు రుణపడి ఉంటాం



ఫౌండేషన్ చైర్మన్, వైస్‌చైర్మన్‌కు సన్మానం

**నవతెలంగాణ-కామారెడ్డి**

సోనియా శంకర్ ఫౌండేషన్‌కు రుణపడి ఉంటామని ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్న మహిళలు అన్నారు. జిల్లా కేంద్రంలో సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్, (టైలరింగ్) మగ్గంవర్క్‌ను గత కొన్ని సంవత్సరాలుగా నేర్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఎన్జీవోఎస్ డేను పురస్కరించుకుని వీరి వద్ద శిక్షణ తీసుకుంటున్న మహిళలు సోనియా శంకర్ ఫౌండేషన్ చైర్మన్ శంకర్ బలేరావ్, వైస్ చైర్మన్ సోనియా బాలేరావును ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న పలువురు

**నవతెలంగాణ-నిజాంసాగర్**

మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలో బుడగ జంగల కాలనీలో కామారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ శోభ రాజు సహకారంతో బీఆర్‌ఎస్ మండల నాయకులు దఫేదర్ విజయ్ కుమార్ చేతుల మీదుగా సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ.. కెసిఆర్ హయంలోనే మహమ్మద్‌నగర్ గ్రామంలో రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో గుణ్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, మండల నాయకులు మహేందర్, మాజీ ఉపసర్పంచ్ నారాయణరెడ్డి, బీఆర్‌ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు మైత్రి సాయగౌడ్, బండి శీను తదితరులు పాల్గొన్నారు.

## బోర్‌వెల్, ద్విచక్రవాహనం ఢీ..

- **ఒకరు మృతి**

**నవతెలంగాణ-జుక్కల్**

మండల కేంద్రంలోని జుక్కల్ పెద్దఎడ్గి వెళ్లే రెండువరుసల రోడ్డుపైన మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా బోర్‌వెల్, ద్విచక్రవాహనం ఢీకొనడంతో వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన మారుతి (45) రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కాగా మృతునికి భార్య, ఐదుగురు పిల్లలున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహన్ని బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## నేడు తైబజార్, వార సంత వేలం పాట

**నవతెలంగాణ-వర్ని**

మండలంలోని ఎస్ఎన్‌పురం గ్రామ పంచాయతీ పరిధిలో గల తైబజార్, వారసంతను ఈనెల 28న ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వేలంపాట నిర్వహించనున్నట్టు పంచాయతీ సెక్రెటరీ సాయిలు మంగళవారం తెలిపారు. తైబజార్‌కు రూ.50వేలు, వారసంతకు రూ.25వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చని సూచించారు.

## డ్రయినేజీ పనులకు శంకుస్థాపన

**నవతెలంగాణ-వర్ని(చందూర్)**

మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో సంత్ నిరంకారి భవన్ వీధిలో డ్రైనేజీ పనులకు వైస్ ఎంపీపీ దశగౌడ్, ఎంపీడీఓ తారాచందు మంగళవారం శంకుస్థాపన చేశారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దణసరి అనసూయ (సీతక్క), జిల్లా ఇంచార్జి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో డ్రైనేజీ పనులకు రూ.5లక్షల నిధులు మంజూరు చేసినట్లు మండల ఉపాధ్యక్షులు నీరడి కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో చందూర్ వైస్ ఎంపీపీ అన్నగౌని దశగౌడ్, ఎంపీడీవో తారచంద్, కాంగ్రెస్ మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి రామ్‌రెడ్డి, కొత్తోళ్ల అశోక్‌రెడ్డి, బొట్టె హన్మండ్లు, ఆర్కల నర్సారెడ్డి, ఘన్‌పూర్ గ్రామ అధ్యక్షులు కొర్ర గోపిచంద్, మేదరి మల్లేష్, పరమేష్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

**నవతెలంగాణ-బోధన్**

బోధన్ మండలం కల్దుర్కి సొసైటీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ శరత్, ఐడీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్ మంగళవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, రేవంత్‌రెడ్డి పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

## పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**నవతెలంగాణ-రెంజల్**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో చిన్నారుల నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టమైన ఇష్టంతో చదివి తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి మంచి ర్యాంకులు సాధించాలని వారు కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బలరాం, చెన్నప్ప, అయిషా, జ్యోతి, సుష్మ, సౌమ్య, సంతోష్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయంగా పరీక్షలు రాయండి

- **డీఈవో దుర్గాప్రసాద్**

**నవతెలంగాణ-రెంజల్**



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయాలని డీఈవో దుర్గాప్రసాద్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, సాటాపూర్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. రాబోవు పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధమై నిర్భయంగా పరీక్షలను రాయాలని విద్యార్థులకు ఆయన సూచించారు. మార్చి 18 వరకు ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులకు అంకిత భావంతో బోధించి ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణులయ్యేలా చూడాలన్నారు. అవసరమైతే ప్రత్యేక శిక్షణను ఇవ్వాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు. త్వరలో ప్రీ ఫైనల్ పరీక్షలను విద్యార్థులకు నిర్వహించి వారి ప్రతిభను గమనించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బలరాం, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నిర్వహకురాలు శ్యామల, సాటాపూర్ ఫారం ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కాజా నసీరుద్దీన్, ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయేషా, చిన్నప్ప, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- **బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి**

**నవతెలంగాణ-ఎడపల్లి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

పదవతరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎడపల్లి మండల పరిధిలో గల తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల కళాశాలను ఆయన సందర్శించి, విద్య బోధనపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాలలో నిర్మించిన సైన్స్ ప్రయోగశాలను సుదర్శన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే పర్యవేక్షించారు. సుదూర ప్రాంతాల నుంచి నిరుపేద బాలికలు ఎడపల్లి గురుకుల పాఠశాలలో చదువుతున్నందున 100శాతం ఉత్తీర్ణత కావాలని ఆయన అన్నారు.

కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచందర్, పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సుహాసినిరెడ్డి, జెడ్పి ఉపాధ్యక్షు రాలు రజితాయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండలా ధ్యక్షులు పులి శ్రీనివాస్‌రావు, జిల్లా నాయకులు బిల్లా రామ్మోహన్, ఎడపల్లి మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరాజ్‌పల్లిలో పర్యటించిన శిక్షణ ఐఏఎస్ అధికారి



పనులను తెలుసుకుంటున్న ట్రెయినీ ఐఏఎస్

**నవతెలంగాణ-బోధన్**

మండలంలోని ఎరాజ్‌పల్లి గ్రామంలో శిక్షణ ఐఏఎస్ అధికారిని కిరణ్మయి మంగళవారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. కంపోస్ట్, సేంద్రియ ఎరువు తయారీని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట డిపిఓ తరుణ్ కుమార్, డిఎల్పిఓ సాయిబాబా, తహసీల్దార్ గంగాధర్, ఎంపిడిఓ వెంకటేష్ జాదవ్, ఎంపీఓ మధుకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, గ్రామస్తులున్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**నవతెలంగాణ-సదాశివనగర్**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (మర్కల్) కామారెడ్డిలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రాధిక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు మార్చ్ 5వ తేదీన ఇంటర్వ్యూ ఉంటుందని, అలాగే డెమోలు నిర్వహించి, ఎంపిక చేయనున్నట్టు పేర్కొన్నారు. కళాశాలలో ఇంగ్లీష్, కామర్స్, స్టాటిస్టిక్స్ సబ్జెక్ట్‌లో అతిథి అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అర్హత, అనుభవం కలిగిన మహిళా అభ్యర్థులు మార్చ్ 2వ తేదీలోపు కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు.

# ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రవేశానికి 6న పరీక్ష

**నవతెలంగాణ-కామారెడ్డి**

వచ్చే విద్యా సంవత్సరం (2024-25)లో బోయినపల్లిలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికై జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక పరీక్షలు నిర్వహించనున్నట్టు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9 నుండి 11 సంవత్సరాల్లో లోపు వయస్సు కలిగిన విద్యార్థిని, విద్యార్థులు అర్హులని ఆయన పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో మార్చి 6న ఇందిరాగాంధీ స్టేడియం నందు ఎంపిక పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇక్కడ ఎంపికైన వారు మార్చి 21న హైదరాబాద్‌లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించే ఎంపిక పరీక్షలకు హాజరు కావలసి ఉంటుందని వివరించారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ఎంపిక కొరకు విద్యార్థుల ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లైయింగ్ జంప్ స్టాండింగ్ బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్‌పుట్, షటిల్ రన్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, వర్టికల్ జంప్, 800 మీటర్ల పరుగు పందెం, వయస్సు నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు మార్చి 6న జిల్లా స్థాయిలో జరిగే ఎంపిక పరీక్షకు వయస్సు, స్టడీ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ, 4వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలతో హాజరు కావాలని సూచించారు. వివరాలకు కలెక్టరేట్‌లోని జిల్లా గిరిజన సంక్షేమాధికారిని సంప్రదించాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

**నవతెలంగాణ-రెంజల్**

తహసీల్దార్ ఎంఏ ఖలీమ్‌ను కాంగ్రెస్ యువజన నాయకులు మంగళవారం ఘనంగా శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. ఇటీవల కమ్మర్‌పల్లి నుంచి బదిలీపై వచ్చిన తహసీల్దార్‌ను కాంగ్రెస్ పార్టీ యువజన మండలాధ్యక్షులు పార్టీ కార్తీక్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గైని కిరణ్, సోషల్ మీడియా కన్వీనర్ లోక కృష్ణ, గైని శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే ప్రజా సంక్షేమం

- **కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండవార్ రాజు**



పనులను ప్రారంభిస్తున్న పలువురు

**నవతెలంగాణ-మద్నూర్**

కాంగ్రెస్ పార్టీ హయంలోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని పెద్దతడుగూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండవార్ రాజు పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆ గ్రామపెద్దలు ఈరన్న నాగనాథ్, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ గంగాధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు సాహెబ్‌రావు, మేనూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ విట్టల్, గురూజీ, హనుమాన్లు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను తీర్చాలి

- **బిఎంఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవోకు వినతి**



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**నవతెలంగాణ-కామారెడ్డి**

కార్మికుల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేస్తూ బిఎంఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రాన్ని అందజేసినట్లు బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, అసంఘటిత కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యం ప్రభుత్వం కల్పించాలన్నారు. రాష్ట్రంలో దారి మళ్లించిన 1004 కోట్ల రూపాయలను భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో వెంటనే జమ చేయాలన్నారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టీజన్లను పర్మినెంట్ చేయాలని, అన్మండ్ డిస్ట్రిబ్యూషన్ వర్కులను ఆర్టిజన్లుగా గుర్తించాలన్నారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో కామారెడ్డి జిల్లా కార్యదర్శి లచ్చయ్య, రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌రెడ్డి, తెలంగాణ బిఎంఎస్ ఆటో యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.శివకుమార్‌గౌడ్, లింగంపేట్ ఆటో యూనియన్ అధ్యక్షుడు సిరాజ్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ

**నవతెలంగాణ-రెంజల్**

మండలంలోని సాటాపూర్ ప్రైమరీ పాఠశాలలో 160 మంది విద్యార్థిని విద్యార్థులకు ఓఎన్జిసి సంస్థ ఆధ్వర్యంలో ఎంపీ ధర్మపురి అరవింద్ సహాయ సహకారాలతో స్కూల్ బ్యాగులను అందజేసినట్లు బిజెపి మండల అధ్యక్షులు గోపికృష్ణ, రెంజల్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఖ్యాతం యోగేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోషం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు వాటిని అందజేయడానికి ముందుకు వచ్చిన సంస్థకు మండల విద్యాశాఖ అధికారి గణేష్‌రావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువజన నాయకులు సంతోష్, మూర్తి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
బుధవారం | ఫిబ్రవరి 28, 2024 | www.navatelangana.com

## బంజారాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి
- ఘనంగా సేవాలాల్ జయంతి


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**నవతెలంగాణ-మాక్లూర్**

మండలంలోని కల్లెడ తండాలో సేవాలాల్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పేదల, బడుగు బలహీన వర్గాల అభివృద్ధే తన ధ్యేయమని సూచించారు.కార్యక్రమంలో జిల్లా జెడ్పీ చైర్మన్ డి. విఠల్ రావు, మాజీ జడ్పీటీసి లత పీర్ సింగ్, తహశీల్దార్ షబ్బీర్, ఎంపీడీఓ క్రాంతి, మాజీ సర్పంచ్ పెదగాని లావణ్య, కార్పొరేటర్ రాయ్‌సింగ్, నాయకులు, కార్యకర్తలు, బంజారా సభ్యులు పాల్గొన్నారు.

## పాలఉత్పత్తులపై క్షేత్ర పరిశీలన



**నవతెలంగాణ-మాక్లూర్**

మండలంలోని అమ్రాద్ గ్రామంలో స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ అధ్వర్యంలో పాల ఉత్పత్తులపై అవగాహన సదస్సులో భాగంగా మంగళవారం ఓడ్యాట్ పల్లి గ్రామంలో క్షేత స్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు కిరణ్ డేశ్ పాండే పాల్గొని రైతులకు గేదెల గురించి, రైతులు నడుపుతున్న విధానం గురించి వివరించారు. ఆవులను ఎలా పెంచుతున్నారు..రైతుల యొక్క అనుభవాలను తెలిపారు. కార్యక్రమంలో ఎస్బిఐ ఆర్‌ఎస్ఇటిఐ కే. రామకృష్ణ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# దర్జీ బతుకుల్లో దర్జా మాయం

- నేడు ప్రపంచ టైలర్ దినోత్సవం
- రెడీమేడ్‌తో తగ్గిన ఆదరణ

**నవతెలంగాణ-ఆర్మూర్/సిరికొండ**

సాధారణ వస్త్రాన్ని కత్తిరించి కలిపి కొట్టి ఒక రూపు తెచ్చేది దర్జీలు. ఒక మనిషికి డ్రెస్‌తో హుందాతనాన్ని తీసుకువస్తున్న దర్జీల బతుకుల్లో దర్జా మాయమవుతోంది. రెడీమేడ్ దుస్తుల రాకతో ఉపాధి కరువైంది. కులవృత్తినే నమ్ముకున్న వారి పరిస్థితి దయనీయంగా మారింది. చాలామంది బతుకుతెరువు కోసం గల్ఫ్ బాటపడుతూ కొందరు ఇతర పనులను వెతుక్కుంటున్నారు. నేడు ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా కథనం.

**టైలర్స్ డే చరిత్ర..**

కుట్టు మిషన్ లేనిరోజుల్లో షార్ట్ ప్యాంట్‌లను కాస్త అటు ఇటుగా చేతితోనే కుట్టేవారు. జర్మన్ దేశానికి చెందిన విలియమ్స్ హెూ అనే శాస్త్రవేత్త 1916లో కుట్టు మిషన్‌ను కనుగొన్నారు. ఆయన ఫిబ్రవరి 28న జన్మించారు. ఆయన జన్మదినాన్ని టైలర్స్ డేగా నిర్వహిస్తారు. పండుగలు, శుభకార్యాల సమయంలో వారికి చేతినిండా పని ఉండేది. తిందామన్న తీరిక ఉండేది కాదు. కాలక్రమంలో ఇతర కులాల వారు దర్జీ వృత్తిని స్వీకరించడంతో పనితగ్గింది. రెడీమేడ్ దుస్తుల రాకతో పరిస్థితి దయనీయంగా మారింది. మార్కెట్లోకి వస్తున్న కొత్త కొత్త ఫ్యాషన్లకు అనుగుణంగా బట్టలు కుట్టే నేర్పు ఉన్న రెడీమేడ్ దుస్తుల వల్ల వారికి ఆదరణ తగ్గుతూ వస్తోంది. రెడీమేడ్ దుస్తులు లభించడంతో చాలామంది వాటిని కొనుగోలు చేస్తున్నారు. దీంతో దర్జీలకు ఉపాధి తగ్గిపోతుంది. పండగల సమయంలో గిరాకి ఉండడం లేదు. చేయడానికి పని లేకపోవడంతో పలువురు దర్జీ వృత్తిని వదులుకొని బతుకుతెరువు కోసం గల్ఫ్ బాట పట్టారు. గల్ఫ్ దేశాల్లో భవన నిర్మాణ కార్మికులుగా, వాచ్మెన్‌గా పనిచేయడానికి వెళ్తున్నారు. కొందరు కుల వృత్తిని వదులుకోలేక స్థానికంగానే ఉంటున్నారు. గతంలో దసరా పండుగకు రెండు నెలల ముందుగానే సీజన్ ప్రారంభమై బట్టలు కుట్టించుకోవడానికి ప్రజలు వరుస కట్టేవారు. పండుగకు పది రోజుల ముందు నుంచే ఆర్డర్లు తీసుకోకపోయే వాళ్లు. కానీ నేడు రెడీమేడ్ దుస్తులు కొంటున్నారు. స్కూలు యూనిఫామ్ లు సైతం రెడీమేంటివే వస్తున్నవి.

**ప్రోత్సాహం కరువు..**

టైలరింగ్ వృత్తిని ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలున్నాయి. కార్పొరేషన్ల ద్వారా అంతంత మాత్రంగానే రుణాలు ఇస్తుందని పలువురు దర్జీలు అంటున్నారు.

**కూలీ రెట్ల ప్రభావం..**

రెడీమేడ్ దుస్తుల రాకతో కుట్టించుకున్న దుస్తులు ధరలు ఎక్కువగా ఉండటంతో ఆసక్తి చూపడం లేదు. అతి తక్కువ మంది మాత్రమే వస్త్రాన్ని కొని దుస్తులు కుట్టించుకుంటున్నారు. కానీ వారు షోరూమ్ లోనే దుస్తులను కొట్టడంతో పేద దర్జీలకు ఉపాధి లభించటం లేదు. పట్టణంతో పాటు మండలంలో సుమారుగా 500 కు పైగా దర్జీలు ఇబ్బందుల్లో కాలం వెళ్లదీస్తున్నారు.

**నేడు సన్మానం, ర్యాలీ**

అంతర్జాతీయ టైలర్స్‌డే సందర్భంగా మేరు కులస్తులు సంఘ భవనంలో సీనియర్ దర్జీలకు సన్మానం. ర్యాలీ సైతం నిర్వహిస్తామని పట్టణ అధ్యక్షులు రవి రాజ్ తెలిపారు.



**నూతన ప్రభుత్వం ఆదుకోవాలి**



నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దర్జీలను ఆదుకోవాలి. విద్యాశాఖ, పోలీస్ శాఖలలో కుట్టించేందుకు టెండర్లను మేరు కులస్తులకు ఇవ్వాలి. దర్జీ వృత్తి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. చేయడానికి పని లేక దర్జీలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కొత్తూరు వినోద్,
టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్మూర్.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలి

- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



2కె రన్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మంగళవారం పాత కలెక్టరేట్ మైదానం నుంచి ప్రగతి హాస్పిటల్ వరకు, తిరిగి అక్కడి నుండి పాత కలెక్టరేట్ మైదానం వరకు 2కే నడక నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక అక్షరాస్యత ఆవశ్యకతను గుర్తెరిగి ప్రతి ఒక్కరు అవగాహన ఏర్పరుచుకోవాలని అన్నారు. తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ఈ దిశగా ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు ఆర్‌బీఐ ద్వారా నిర్వహిస్తున్న అక్షరాస్యత వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్.బీ.ఐ డీజీఎం సూర్యకాంత దాస్, రీజినల్ మేనేజర్ శ్రీకాంత్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి.నవీన్ కుమార్, ఎస్.డి.సి.సి బ్యాంకు సీఈఓ నాగ భూషణం, పీ ఐ బి అధికారి ధర్మా నాయక్, ఆర్‌ఎస్ఈటిఐ డైరెక్టర్ శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, బ్యాంకుల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గమ్యం చేరడం సమయపాలనతోనే సాధ్యం

- ప్రొఫెసర్ ఆంజనేయులు


మాట్లాడుతున్న ప్రొఫెసర్ అంజేయులు

**నవతెలంగాణ-ధర్పల్లి**

ప్రతి విద్యార్థి తన భవిష్యత్తుని ఉన్నత స్థానం వైపు గమ్యానికి చేరుకోవాలంటే సమయపాలన అత్యవసరమని అలా జరిగినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోవడం సాధ్యమవుతుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రొఫెసర్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల కేంద్రములోని హంసవాహిని పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పరీక్షలకు సంసిద్ధం అయ్యే సమయంలో తమ లక్ష్యాన్ని ఎలా నిర్ణయించుకోవాలి.. తాము ఎంచుకున్న లక్ష్యాన్ని ఎలా సాధించాలనే ప్రయాణంలో సమయపాలన అనేది చాల ముఖ్యమని అన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్ళితే విజయమనేది సాధ్యమవుతుందని అవగాహన కల్పించారు. రానున్న కాలంలో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను వివరించారు. ప్రతి ఒక్కరు 10/10 మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు ఆయన విద్యార్థులతో ప్రత్యేకంగా చిట్ చాట్ చేసి వారివారి మేధస్సులను పరిశీలించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల ఉన్న శ్రద్ధ, లక్ష్యం, విద్యాబోధన పద్ధతులను అయన కొనియాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పురుషోత్తం,అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస చక్రవర్తి, డైరెక్టర్ మాన్సింగ్,ఉపాధ్యాయులు శ్రీకాంత్, రామకృష్ణ, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- జీవశాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ దేవరాజు శ్రీనివాస్



మాట్లాడుతున్న ప్రొఫెసర్ డాక్టర్ దేవరాజు శ్రీనివాస్

**నవతెలంగాణ-ఆర్మూర్**

విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలి అని డాక్టర్ దేవరాజు శ్రీనివాస్ అన్నారు. పట్టణ శివారులోని గాంధీ నగర్ లో గల ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో మంగళవారం వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ దీనికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ జీవశాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ దేవరాజు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి సైన్స్‌పై ఆసక్తిని పెంచుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఇటీవల మన దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఒకే రాకెట్ తో 104 ఉపగ్రహాలను విజయవంతంగా పంపి తొలి దేశంగా రికార్డు సృష్టించిందన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విధంగా బోధన చేయాలని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ మానస గణేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ జిజ్ఞాసను పెంచడానికి ప్రతి సంవత్సరం ఇలాంటి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందుతాయని ఆయన అన్నారు. సైన్స్ పట్ల మక్కువ పెంచడం వల్ల భవిష్యత్తులో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో తమ కెరీర్ ను ఎంచుకొని ఉన్నత స్థానంలో స్థిరపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు అంశాల్లో ప్రదర్శించిన వాటిని తిలకించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల పాలనాధికారిని పద్మ, వైస్ ప్రిన్సిపాల్ రమేష్, ఇన్చార్జ్ సృపన్, ప్రాజెక్ట్ గైడ్ లు ప్రసాద్, సుమతి, నిఖిల, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా రవి పబ్లిక్ స్కూల్ 39వ వార్షికోత్సవం

- ఆశయాలకు అనుగుణంగా విద్యాబోధన అభినందనీయం
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల
- ఆటలకు ఎక్కువగా ప్రాధాన్యతనివ్వాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

బాగా చదువుకొని తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలని, అందుకు అనుగుణంగా రవి పబ్లిక్ పాఠశాలలో విద్యా బోధన చేయడం అభినందనీయమని ముఖ్య అతిథి జిల్లా ప్రధాన న్యాయూర్తి సునీత కుంచాల అన్నారు. సోమవారం రాత్రి నగరంలోని శ్రావ్య గార్డెన్‌లో నిర్వహించిన 39వ రవి పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయూర్తి సునీత కుంచాల, జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, సీనియర్ జర్నలిస్టు, ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, రవి పబ్లిక్ స్కూల్ చైర్మన్ మహేందర్ రెడ్డి, కరస్పాండెంట్ సరళ మహేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్యాం కుమార్, ప్రధానోపాధ్యాయురాలు మాధురి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా ప్రధాన న్యాయూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల నృత్యాలు చిన్నప్పటి రోజులను, చదువు కునే రోజులను గుర్తు చేశాయన్నారు. ఇంటర్ కు వెళుతున్న తరుణంలో విద్యార్థులు వారికి నచ్చిన రంగాన్ని ఎంచుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ అవసరం మేరకే ఇవ్వాలని, దానివల్ల సైబర్ క్రైం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. సోషల్ మీడియాలో అమ్మాయిలు ఫొటోస్ షేర్ చేసుకోవడం వల్ల ఫొటోస్ మార్ఫింగ్ చేసి ఇబ్బందులు పెట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు సమయం కేటాయించాలని, పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తల్లిదండ్రులు నేర్పించాలని అన్నారు. సోషల్ మీడియాలో కొత్త కొత్త విషయాలు తెలుసుకొని దుర అలవాట్లకు దగ్గరౌతున్నారన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వద్దన్నారు. డ్రైవింగ్ తెలియక యాక్సిడెంట్లు అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. వాహనం నడిపి దొరికితే మైనర్ తండ్రి మీద కేసులు బుక్ చేయడం జరిగిందని, వాహన యజమాని, జైలు కు వెళ్ళే పరిస్థితి నెలకొంటుందని తెలి పారు. ఇంట్లో మగ పిల్లలకి తల్లి ని, చెల్లిని గౌరవించేలా నేర్పించాలని అప్పుడే ఆడపిల్లలతో ఎలా ప్రవర్తించాలో వారికి అర్థమవుతుందన్నారు. జిల్లా విద్య శాఖ అధికారి ఎస్.వి దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ.. టెక్నాలజీ కి విద్యార్థులు అలవాటు పడ్డారని. స్మార్ట్ ఫోన్ కు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చూసుకోవాలని, మైదానంలో ఆడే ఆటలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాలని, అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని, చదువులో రాణిస్తారని అన్నారు. తల్లి మొదటి గురువు అని తల్లి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అప్పుడే భవిష్యత్‌లో రాణిస్తారని అన్నారు. కరస్పాండెంట్ సరళ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సంవత్సరాలుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, వ్యాపారంగా మారుతున్న కారణంలో సంస్కృతి, సాంప్రదాయాలను ఒక వైపు, టెక్నాలజీని మరోవైపు నేర్పిస్తూ నిజామాబాదులో ముందంజలో ఉండటం సంతోషాన్ని ఇస్తుందన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

# ఆడపిల్లల విద్యకు ప్రాధాన్యతనివ్వాలి

- ఐసిడిఎస్ పిడి రసూల్‌బి

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడవో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీలకు, ఐకేపీ, ఆశ కార్యకర్తలకు భేటీ బచావో భేటీ పడవో పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యకామనికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ జిల్లా పిడి రసూల్ బీ పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లలకు విద్యను అందించడంలో ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఆడపిల్లల విద్య యొక్క ప్రాముఖ్యత ను, అనిమియా యొక్క ప్రాముఖ్యతను గురించి శిక్షణ కార్యక్రమంలో వివరించారు. ఆడపిల్లలు అన్ని రంగాలలో ఎలా రాణిసున్నారో.. ఏవిధంగా ప్రోత్సాహం అందించాలి అనే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆడపిల్లలపై జరుగుతున్న ఆకృత్యాలు, భ్రూణహత్యలు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చింత రాజ శ్రీనివాస్, తహసిల్దార్ ఆంజనేయులు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వామి, బిఆర్ బీ కో ఆర్డినేటర్ విజయ లక్ష్మి, ఏసీడీపీఓలు జ్ఞానేశ్వరి, స్వర్ణలత, పోషణభియాన్ కోఆర్డినేటట్ రాంబా బు, మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ కవిత, సౌమ్య, ఐసిడిఎస్ మండల పర్యవేక్షకురాలు సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఐసిడిఎస్ పిడి రసూల్‌బి

## పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బస్సులు అందుబాటులో ఉండేలా చూడాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**నవతెలంగాణ-ఆర్మూర్**

నేటి నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో బస్సు సౌకర్యాలు ఉండేలా చూడాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగరాజు అన్నారు. ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ పృథ్వి రాజ్ గౌడ్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఆర్మూర్లో ఇంటర్ విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్దకు అందుబాటులో ప్రభుత్వ బస్సు సౌకర్యాలు ఉండేలా చూడాలని అన్నారు. పిప్రి ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు కోసం స్పెషల్ బస్సు వేయించాలని డిపో అసిస్టెంట్ మేనేజర్ కోరినట్టు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సౌకర్యం, ఫ్యాన్స్ ఏర్పాటు, పరీక్ష సెంటర్లలో మెడికల్ బృందాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ డాక్టర్లని కోరామన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ మండల అధ్యక్షులు జవహర్ సింగ్ పాల్గొన్నారు.

# బిజెపి, ఆర్‌ఎస్ఎస్ మతోన్మాదంపై పోరాడాలి

- రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

బిజెపి, ఆర్‌ఎస్ఎస్ మతోన్మాదంపై పోరాడాలని రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోగల ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి మాట్లాడుతూ.. భారతదేశంలో శాస్త్రీయ విధానంపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. బిజెపి మనువాద దాడులను తిప్పి కొట్టే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చరిత్రను వక్రీకరిస్తూ కేవలం మనువాద సంస్కృతిని పెంపొందించే దిశగా బిజెపి,ఆ ర్ఎస్ఎస్ అడుగులు వేస్తుందని తెలిపారు. ప్రజలు కలిసికట్టుగా ఈ మనువాద విష సంస్కృతిని పారద్రోలాలని తెలిపారు. వాట్సప్ యూనివర్సిటీ ద్వారా విద్యార్థులు, యువత, ప్రజల మెదడులను బిజెపి, ఆర్‌ఎస్ఎస్ వారు విష సంస్కృతితో వ్యాపింప చేస్తున్నారని, దీన్ని ప్రజలు పసిగట్టాలని కోరారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న రైతుల మీద జరిగిన దాడులను తిప్పి కొట్టాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. దేశవ్యాప్తంగా యూనివర్సిటీలలో ముఖ్యమైన విద్యా కేంద్రాలయాల్లో విద్యార్థులతో ముఖాముఖి చర్చ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీలో మార్చి 12న విద్యార్థులతో ముఖాముఖి చర్చ ఉంటుందని అన్నారు. మనువాద సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడే వారందరూ రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్ వినాయక్ రెడ్డి, జాగో తెలంగాణ కోర్ కమిటీ మెంబర్ ప్రొఫెసర్ పద్మజ, స్టేట్ కమిటీ మెంబర్ నిర్మల, పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మహేష్, నిజామబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అంజలి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, రాజేశ్వర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అషర్, కోశాధికారి నిఖిల్, నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్‌రెడ్డి

**నవతెలంగాణ-ఆర్మూర్**

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో గల 8, 9వ వార్డుల్లో పర్యటించి, త్వరలోనే పరిష్కరిస్తామని నియోజక వర్గ ఇంచార్జ్ వినయ్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రవి గౌడ్, ఆకుల రాము, కోనపత్రి కాశిరాం, పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మున్ను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

24వ వార్డు కౌన్సిలర్ ఆకుల రాము బావమరిది అల్లకొండ నవీన్ మంగళవారం నూతనంగా ప్రారంభించిన బెల్లం టీ పాయింట్‌ని సందర్శించి అభినందనలు తెలిపారు.

## చెక్కు అందజేత

**నవతెలంగాణ-మాక్లూర్**

మండలంలోని మామిడిపల్లి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న రంజిత్‌కుమార్ ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. దాంతో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది బాధిత కుటుంబానికి చెక్కును మంగళవారం అందజేశారు. గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న రంజిత్ పోస్ట్ ఆఫీస్ 399 యాక్సిడెంట్ పాలసీ కట్టాడు. ఆయన రోడ్డు ప్రమాదంలో మరణించగా రంజిత్ తల్లికి పోస్ట్ ఆఫీస్ నుంచి రూ. 10 లక్షల చెక్కును మంగళవారం పంచాయతీ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ కార్యదర్శి అరుణ్, సిబ్బంది, పున్నారజ్, లింగన్న పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు భూమిపూజ

**నవతెలంగాణ-మాక్లూర్**

మండలంలోని కల్లేడ, మామిడిపల్లి గ్రామాల్లో సిసి రోడ్లకు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి మంగళవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్ నాయక్, జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాజేందర్, బాలు, ప్రదీప్, కంది సాయిలు, రాములు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంకర జాతి ఆవులకు తైలేరిసిస్ టీకాలు

**నవతెలంగాణ-మాక్లూర్**

మండలంలోని కొత్తపల్లి గ్రామల్లో సంకర జాతి ఆవులకు తైలెరిసిస్ టీకాలను వైద్యులు కిరణ్ డేష్ పాం డే మంగళవారం వేశారు. 35 సంకర జాతి ఆవులకు టీకాలు వేశారు. ప్రతి రైతు తప్పని సరిగా టీకాలు వేయించాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో వైద్యులు ఉమమ సహేర్ వస్, వి ఎల్ ఓ వినిత, జేవిఓ గంగజమున, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 12న టీయూలో సదస్సు

- తెలంగాణ ప్రజాస్వామ్య వేదిక నాయకులు
- వర్శిటీ సందర్శన

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

తెలంగాణ యూనివర్సిటీని మంగళవారం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, తెలంగాణ ప్రజాస్వామ్య వేదిక నాయకులతో కలిసి సందర్శించారు. యూనివర్సిటీ లో ఉన్న సదుపాయాలను ప్రొఫెసర్ పున్న బసవయ్య ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆకునూరి మురళి, ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, ప్రొఫెసర్ పద్మజ మాట్లాడుతూ యూనివర్సిటీ నీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ లో అన్ని కోర్సులను, రెగ్యులర్ ఫ్యాకల్టీని అందించాలని కోరారు. యూనివర్సిటీల అభివృద్ధికి ప్రత్యేక గ్రాంట్లు విడుదల చేయాలని సూచించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్య, ఉపాధి అవకాశాలను దెబ్బతీసిందని విమర్శించారు. బీజేపీ విధానాల వల్ల నిరుద్యోగం పెరుగుతుందని, ఫేక్ న్యూస్ ద్వారా ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై అవగాహన కల్పించేందుకు మార్చ్ 12న టీయూలో సదస్సు నిర్వహిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జనయ్య, జాగో తెలంగాణ నాయకురాలు నిర్మల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పున్నయ్య, పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, టీయూ నాయకులు ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



వ్యక్తి మృతదేహం

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు పట్టణ ఎస్‌హెచ్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి సోమవారం కామారెడ్డి రాజా ఆయిల్ మిల్ (లేబర్ అడ్డా) వద్ద కదలలేని స్థితిలో పడి ఉండగా.. 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆ వ్యక్తి మృతిచెందాడు. అ వ్యక్తి మృతదేహాన్ని మార్చురీలో భద్రపర్చారు. కాగా మృతుడు కామారెడ్డిలో గత కొన్ని రోజుల నుంచి బిక్షాటన చేస్తున్నట్టు తెలిసింది. మృతుడి వివరాలు తెలిసిన వారు కామారెడ్డి పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

## సజ్జనపల్లి పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం



స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల సజ్జన్‌పల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామోదర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంత గౌరవప్రదమైనదో గుర్తించి తద్వారా ప్రేరణ పొందాలన్నారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థుల పనితీరును ఆయన అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బన్సీ, పద్మ జాకీర్, కవిత, సంగమేశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జొన్న పంటతో రైతులకు సిరులు

- జిల్లా వ్యవసాయాధికారిని భాగ్య లక్ష్మి

నవతెలంగాణ-పిట్లం

జొన్న పంట సాగుతో రైతులకు సిరులు వస్తాయని జిల్లా వ్యవసాయాధికారిని భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని కంబాపూర్ గ్రామంలో జొన్న, వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రబీ సీజన్‌కు గానూ జొన్న పంట సాగుకు అత్యల్ప పెట్టుబడులు, అతి తక్కువ నీటి సాంద్రతతో అధిక దిగుబడులే కాకుండా, రబీసాగులో జొన్న పంట మేటి అని ఆమె అన్నారు. నల్లరేగడి భూములలో ఒక ఎకరా జొన్న పంట సాగు పెట్టుబడికి గానూ రూ.15 వేల నుంచి 20 వేలు ఖర్చవుతున్నప్పటికీ సుమారు 25 క్వింటాళ్ల నుంచి 30 క్వింటాళ్ల జొన్నలు దిగుబడి వస్తాయన్నారు. దీంతో మార్కెట్ విలువ ప్రకారం క్వింటాలు ధర రూ.3వేలు ధర చొప్పున 75 వేల రూపాయల దిగుబడులు వస్తాయని అన్నారు. అందుకుగానూ ప్రతి రైతు జొన్న పంటలపై మెలకువలు పాటించాలని ఆమె సూచించారు. పంట రక్షణకై పొలం చుట్టూ పందుల నివారణకు ఫెన్సింగ్ (బైండింగ్) వైరు అమర్చుకోవాలన్నారు. పక్షుల నివారణకు గాను డప్పు సౌండ్, బెదురులు ఏర్పాటు చేసుకొని జొన్న పంటను కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రదీప్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, శివరాం, రాజు రైతులు పాల్గొన్నారు.



పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి

## ఆర్థిక లావాదేవీలు సంక్రమంగా నిర్వహించాలి

- ఏపీఎం రాజిరెడ్డి

నవతెలంగాణ-సదాశివనగర్



ఆర్థిక లావాదేవీలు సంక్రమంగా నిర్వహించాలని ఏపీఎం రాజిరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం మండల సమైఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సమైఖ్య అధ్యక్షురాలు శోభ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏ.పి.యం రాజిరెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక లావాదేవీలు సక్రమంగా నిర్వహించాలని వివిధ గ్రామాల అధ్యక్షులకు సూచించారు. బ్యాంకు లింకేజి పూర్తిస్థాయిలో టార్గెట్ పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ సంతోష్ కుమార్, ఎపిడి మురళి, డీ.పి.యంలు రవీందర్, వకుల సురేష్ కుమార్, సి.సి.లు అబ్బ లింగం, ఆంజనేయులు, రాములు, నరేందర్‌రెడ్డి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

నవతెలంగాణ-తాడ్వాయి

మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కృష్ణ చైతన్య గౌడ్, ఉపాధ్యక్షులుగా గాడ్ల మల్లేశం, కామనీ సునీల్, ప్రధాన కార్యదర్శిగా కందడి ప్రవీణ్‌రెడ్డి, కార్యదర్శిగా నడిపి రాజ్‌కుమార్, క్యాషియర్‌గా సంగేపు మురళి, ప్రధాన సలహాదారులుగా నవీన్‌రావు, సాయిబాబా, నరేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మద్యం తాగి వాహనం నడిపినందుకు జరిమానా, జైలు శిక్ష

నవతెలంగాణ-కామారెడ్డి

భిక్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం మద్యం తాగి వాహనం నడిపినందుకుగానూ ఎల్.కృష్ణంరాజుకు రెండవ తరగతి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ప్రతాప్, రెండు రోజుల జైలు శిక్ష, రూ.200 జరిమానా విధించినట్లు భిక్కనూర్ ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం చట్టరీత్యా నేరమని, కావున ఎవరూ మద్యం తాగి వాహనాలు నడుపవద్దని సూచించారు.

## డ్రంకెన్‌డ్రైవ్ కేసులో జైలు శిక్ష

నవతెలంగాణ-భిక్కనూర్

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో దోమకొండ మండలం ఫర్దిపేట్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి రెండురోజులు జైలుశిక్ష, రూ.200 జరిమానా విధించినట్టు ఎస్సై రామచంద్రనాయక్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసు నమోదు చేసి జైలుకు పంపించనున్నట్టు హెచ్చరించారు. ఈ తనిఖీలలో కానిస్టేబుల్ సిబ్బంది, పోలీసులు ఉన్నారు.

## జాకోరా వైస్ చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం

జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-వర్ని

మండలంలోని జాకోరా సొసైటీలో వైస్ చైర్మన్ గఫార్‌పై, సొసైటీ సభ్యులు 9మంది అవిశ్వాస తీర్మానం చేశారు. దీంతో మంగళవారం అవిశ్వాస సమావేశాన్ని జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. అవిశ్వాసం వ్యక్తం చేసిన 9 మంది సభ్యులు సమావేశానికి హాజరు కాకపోవడంతో ఫోరం లేదని, 12 గంటల వరకు అధికారులు వేచిచూశారు. సభ్యుల ఫోరం లేకపోవడంతో యధావిధిగా అదే వ్యక్తి గఫార్‌ను వైస్ చైర్మన్‌గా అధికారులు ప్రకటించారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-దోమకొండ

బీబీపేట్ మండల కేంద్రంలో వాసవీ క్లబ్ ప్రతినిధులు భాశెట్టి నాగేశ్వర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి పెద్ది వీణ, వైద్య బృందం అక్యూపంక్చర్, న్యాచురోపతి ఆధ్వర్యంలో 140 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ ప్రతినిధులు శ్రీధర్, వైద్యులు ఉన్నారు.

## రథోత్సవానికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోండి

- గ్రామ కార్యదర్శి సందీప్‌కు వినతి

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం నిర్వహించే రథోత్సవానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కార్యదర్శి సందీప్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. దళితవాడలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని ప్రతి ఒక్కరూ ఇలాంటి నిర్మాణాలు చేపడితే రథోత్సవానికి చాలా ఇబ్బందులు ఎదురవుతాయని ముందు జాగ్రత్తగా ఫిర్యాదు పట్ల చర్యలు తీసుకొని రథోత్సవ రహదారిని అక్రమ కట్టడాలకు గురికాకుండా చూడాలని గ్రామస్తులు కోరారు.

## ప్రత్యామ్నాయ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పిట్లం

ప్రత్యామ్నాయ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి దేవిసింగ్ అన్నారు. మంగళవారం మండలంలోని పిట్లం, చిన్నకొడప్‌గల్, మద్యల్‌చెరువు గ్రామాల ఇటుక బట్టీల వద్ద ప్రత్యామ్నాయ పాఠశాలలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, పిల్లలు ఎవరు కూడా పనులు చేయరాదని, ఒకవేళ వారి చేత పిల్లల తల్లిదండ్రులు, ఇటుక బట్టీ యజమానులు పనులు చేయించినట్లయితే శిక్షర్హులు అవుతారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆ ప్రాంతం క్లస్టర్ రిసోర్స్ పర్సన్ హైమద్ పాషా, వివిధ ప్రాంతాల క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు గోపాల్ ఠాకూర్, విట్టవ్వ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు సన్మానం



ఎంపీడీవోను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-జుక్కల్

బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాదారావ్ దేశాయి ఆధ్వర్యంలో మాజీ సర్పంచులు, జుక్కల్ మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో శ్రీనివాస్‌ను మంగళవారం సన్మానించారు. మండలంలోని నాగల్‌గావ్, మాదాపూర్, చండేగాం, లాడేగాం, హంగర్గ, చిన్నగుల్లా, బస్వాపూర్, జుక్కల్, కౌలాస్ జీపీల మాజీ సర్పంచులు సాంప్రదాయంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో యాదగిరి, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

- వట్టిమాటలు కట్టిపెట్టి ఏ అభివృద్ధి పనులు చేపట్టావో వివరించు
- జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

నవతెలంగాణ-జుక్కల్

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి చేపట్టామని.. ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మికాంతారావు వట్టిమాటలు కట్టిపెట్టి ఏ అభివృద్ధి పనులు చేపట్టావో ప్రజలకు వివరించాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీపీ యశోదా నీలుపటేల్ కార్యాలయంలో బీఆర్ఎస్ సర్పంచులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి అత్యధిక మెజార్టీ ఇచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతమున్న ఎమ్మెల్యే అవాకులు చెవాకులు పేలడం మానేయాలని కేసీఆర్‌ను, తనను తిట్టడం తప్పా ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. బీఆర్ఎస్ హయంలో అభివృద్ధి జరిగి పల్లెలు వికసించాయని, పల్లెల రూపురేఖలు మారాయని అన్నారు. 500ల పైచిలుకు కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని లేకుంటే ప్రజల మద్దతుతో పోరాటాలు చేసి సాధిస్తామని తెలిపారు. సర్పంచ్‌లు చేపట్టిన పనులకు సంబంధించిన సమారు రెండు కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కరింప చేస్తానని సర్పంచులకు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఉమాకాంత్ దేశాయి, బీఆర్ఎస్ నాయకులు నీలుపటేల్, మాదారావ్ దేశాయి, బొల్లి గంగాధర్, వెంకట్‌రావ్ పటేల్, రాజశేఖర్ పటేల్, జ్ఞానేశ్వర్, హన్మండ్లు, రాజు, మాజీ సర్పంచులు రాములు, రవిపటేల్, సంజీవ్, గొల్ల హన్మండ్లు, దినేష్, గణేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే షిండే

## జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ జన్మదిన వేడుకలు



విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రామారెడ్డి

జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్, స్థానిక జెడ్పీటీసీ నారెడ్డి మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించాయి. మండలంలోని ఆయా పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. అనునిత్యం పేదల కోసం స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవలు చేస్తూ, నమ్మిన సిద్ధాంతంతో నిస్వార్థపరంగా ప్రజలకు సేవ చేస్తూ, నిత్యం ప్రజల్లో ఉంటున్న జనహృదయనేత మోహన్‌రెడ్డి అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివారెడ్డి, చిన్న భాస్కర్, కుమ్మరి శంకర్, నామాల రవి, ఇర్షాద్, బిపేట నర్సింలు, వడ్ల లక్ష్మీరాజ్యం, పరశురాం, గణేష్, చింతకుంట కిషన్, ఫారూఖ్, సున్నపు రమేష్, సాయిలు తదితరులున్నారు.

# ఉన్నత విలువలతో విద్యాబోధన అందిస్తున్నాం

- ఇందూర్ హైస్కూల్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కొడాలి కిషోర్

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలోని ఇందూర్ హైస్కూల్లో విద్యార్థులకు ఉన్నతమైన ప్రమాణాలతో విద్యాబోధన అందిస్తున్నామని, దాంతో ఎందరో విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో దేశ, విదేశాలలో స్థిరపడ్డారని ఇందూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ అన్నారు. సోమవారం రాత్రి ఇందూర్ హైస్కూల్లో నిర్వహించిన 22వ వార్షికోత్సవ వేడుకలను ఆయన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండేలా, నైతిక విలువలు అలవర్చుకునేలా, జీవితంలో ఉన్నత స్థాయికి చేరేలా సంపూర్ణమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడడం మా విద్యా బోధనకు నిదర్శనమని అన్నారు. అనంతరం లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు వారి పిల్లలకు సామాజిక మాధ్యమాలకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండేలా చూడాలని సూచించారు. సెల్‌ఫోన్, టీవీల వినియోగం వలన విద్యార్థుల ప్రవర్తన చెడుగా మారే అవకాశం ఉందని, కావున వారిని సాధ్యమైనంత వరకు ప్రేమానురాగాలు, ఆప్యాయతలు పంచాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. రంగురంగుల విద్యుత్ దీపాలతో సరికొత్త టెక్నాలజీతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు బసవేశ్వర రావు, అమర్‌నాథ్‌రావు, నరసింహారాజు, ప్రవీణ్, శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, లావణ్య, లక్ష్మి, హెచ్‌ఎం రామారావు పాల్గొన్నారు.



వార్షికోత్సవ వేడుకలు ప్రారంభిస్తున్న దృశ్యం

## మానసిక ఆరోగ్యంపై అవగాహన

నవతెలంగాణ-కామారెడ్డి

మండలంలోని గర్గుల్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానసిక ఆరోగ్య అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు వీరబ్రహ్మం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి మానసిక వైద్య నిపుణులు డా.జీ.రమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మానసిక సమస్యలపై, పరీక్షా కాలంలో ఒత్తిడిని అధిగమించడంపై అవగాహన కల్పించారు. మానసిక సమస్యలు తలెత్తితే నేరుగా వైద్యులను సంప్రదించాలని, లేదా మానసిక ఆరోగ్య కేంద్రం టోల్ ఫ్రీ నెంబర్ 14416ను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దయానంద్, ప్రసన్నలత, శ్రీపాద, పవన్‌కుమార్, శ్రీదేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-భిక్కనూర్/మద్నూర్/లింగంపేట్

ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎమ్మార్వో శివ ప్రసాద్ తెలిపారు. నేటి నుండి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం వద్ద ఎవరు ఉండవద్దని అలాగే పరీక్షలు ముగిసే వరకు జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారికి శాఖపరమైన చర్యలు తప్పవని తెలిపారు.

**విద్యార్థులు సమయపాలన పాటించాలి..**

**మద్నూర్ :** మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 28న ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షలకు అన్ని రకాల పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్ష నిర్వహణ చీఫ్ సూపరింటెండెంట్ గంగాధర్ తెలిపారు. నిమిషం ఆలస్యమైనా పరీక్ష రాసేందుకు అర్హత కోల్పోతారని, విద్యార్థులు సమయపాలన పాటించి హాజరుకావాలని సూచించారు.

**లింగంపేట్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్నాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సూచనలు చేశారు. పరీక్ష రాసే విద్యార్థి నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని, సమయాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థిని విద్యార్థులు గంట ముందే, 8 గంటలకే పరీక్ష కేంద్రంలోకి రావాలని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ వాచ్‌లను అనుమతించబోమని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సాయిలు, ఇన్విజిలేటర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



మద్నూర్ : పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న గంగాధర్

## విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని లింగంపల్లిలో తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకటరాములు ఆధ్వర్యంలో అనీమియా ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబుతో బాధపడకుండా మంగళవారం ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను విద్యార్థులకు ఉచితంగా అందజేసినట్టు డాక్టర్ క్రాంతి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, భోజన సమయంలో పరిశుభ్రత గురించి సూచించారు. ఆహారంలో తాజా కూరగాయలు, పండ్లు, గుడ్లు, మాంసకృత్తులతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. రక్తహీనత ఉన్న విద్యార్థులను రక్త పరీక్ష ద్వారా గుర్తించి ఉచితంగా ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వెంకట రాములు, ఆర్‌బిఎస్‌కే డాక్టర్లు నిక్కత్, ఫార్మసిస్ట్ ఉమారాణి, ఏఎన్ఎం స్వప్న అధ్యాపకులు సబిహ సుల్తానా సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-భిక్కనూర్

మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీరు పోసి జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో సంతోష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని అంతంపల్లి గ్రామంలో నర్సరీలోని మొక్కలను ఆయన పరిశీలించారు. అలాగే ఉపాధిహామీ పనులను పరిశీలించి కూలీలకు వేసవిని దృష్టిలో ఉంచుకొని అందుబాటులో టెంటు, మంచినీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఏపీవో రాధిక, పంచాయతీ కార్యదర్శి స్నేహ, టీఏ రాజు తదితరులున్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-భిక్కనూర్



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ

మండలంలోని కంచర్ల గ్రామంలో ఎంపిపి గాల్‌రెడ్డి సీసీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందని, 10లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, యూత్ మండలాధ్యక్షులు తిరుపతి గౌడ్, కంచర్ల అధ్యక్షులు సాయగౌడ్, నర్సాగౌడ్, శేఖర్‌రెడ్డి, బిక్షపతి, తిరుపతిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలన

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని కంఠాలీ, చిన్న గుల్లా, పెద్ద గుల్లా, గుల్లా తాండా, పెద్ద ఎడ్గి గ్రామాలలో అభివృద్ధి పనులను ఎంపీడీవో శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉపాధిహామీ పనులను వేగవంతం చేయాలని అన్నారు. కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. ఆయన వెంట చిన్నగుల్లా కార్యదర్శి నాగయ్య తదితరులు ఉన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

• నేడు మొదటి సంవత్సరం పరీక్షలు

నవతెలంగాణ-విలేకరులు

**బాల్కొండ** :మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటిసంవత్సరం విద్యార్థులు 275 మంది పరీక్షకు హాజరుకానున్నారని కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ గంగారాం తెలిపారు. నిమిషం ఆలస్యం వచ్చిన అనుమతించబోమని పరీక్ష కేంద్రానికి విద్యార్థులు గంట ముందే చేరుకోవాలని తెలిపారు. సెల్ ఫోన్స్, డిజిటల్ గడియారాలు, షూస్‌కు అనుమతి లేదని అన్నారు.

**డిచ్‌పల్లి**:ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల (2024) నిర్వహణ కోసం డిచ్ పల్లి మండలంలో నాలుగు సెంటర్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల కేంద్రంలోని ఎస్‌పిఆర్ కళాశాలలో, మండలంలోని ధర్మారం (బి) లోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా కళాశాలలో 355మొదటి సంవత్సరం, ఖిల్లా డిచ్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి పక్కన ఉన్న మోడల్ కళాశాలలో 392 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వారు వివరించారు.

**ధర్పల్లి** : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుండి ప్రారంభం అయ్యే ఇంటర్ వార్షిక పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి పి.సురేష్ బాబు మంగళవారం ఓప్రకటనలో తెలియజేశారు.



ధర్పల్లిలో..

వార్షిక పరీక్షలు మార్చి 14వ తేదీ వరకు జరుగుతున్నట్లు తెలిపారు. ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులు 408 మంది,



బాల్కొండలో..

ద్వితీయ సంవత్సర విద్యార్థులు 444 మంది హాజరు కాబోతున్నారని తెలిపారు.విద్యార్థులు ఉదయం 8:30 నిమిషాల లోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలియజేశారు.. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోనికి అనుమతి ఉండదని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్స్ కానీ, డిజిటల్ వాచ్‌లు కానీ, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు కానీ పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబడదని తెలియజేశారు.



మోర్తాడ్‌లో...

**మోర్తాడ్**: నేటి నుండి నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని సౌకర్యాలు, ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.గంగాధర్ తెలిపారు. ఇన్విజిలేటర్లకు ప్రిన్సిపల్ అవగాహన కల్పించారు. కళాశాల ప్రాంతంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరు కూడా కళాశాల సమీపంలో తిరగకూడదని సూచించారు. మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం విద్యార్థులు సుమారు 500 మందికి పైగా పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు.

## భక్తమార్కండేయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని కోటగల్లి మార్కండేయ మందిరంలో శ్రీ భక్త మార్కండేయ ప్రాణప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం శతాధిక ప్రతిష్టాపనాచార్యులు చౌట్‌పల్లి గంగాప్రసాద్ దీక్షితులు హోమం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. నగర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య, నగర పద్మశాలి సంఘం బాధ్యులు గంట్యాల వెంకట్ నర్సయ్యదాసరి గుండయ్య, కైరంకొండ విఠల్, బింగి మోహన్, మందిర కమిటీ చైర్మన్ లక్ష్మపతి దేవదాస్, సభ్యులు పాల్గొన్నారు.

**చంద్రశేఖర్ ఆజాద్ ఉద్యమ స్ఫూర్తితో**

## అపురూపలో శ్రీవారి కల్యాణోత్సవం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మామిడిపల్లి గ్రామ శివారులో గల అపురూప వెంకటేశ్వర ఆలయంలో సప్తాహ్నిక పుష్కర బ్రహ్మోత్సవాలు భాగంగా ఆరవ రోజు కళ్యాణ మహోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు, శ్రీ భూ సమేత అపురూప వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్పర్సన్ అమృత లత, కమిటీ సభ్యులు, రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, రమణ రెడ్డి, అర్చకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను కలిసిన ఎన్ఎస్‌యుఐ నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ యుఐ) అధ్యక్షుడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ని తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం, ప్రధాన కార్యదర్శులు బానోత్ సాగర్ నాయక్, అల్లూర్ రాజేందర్ లు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళ నుంచి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని, ఇప్పుడు అలా కాకుండా త్వరలోనే రాష్ట్రంలోని యూనివర్సిటీలను సందర్శించి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపినట్లు వారు వివరించారు.



## చేవెళ్ల సభకు తరలిన మహిళలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి/భీంగల్‌రూరల్

కాంగ్రెస్ సర్కారు తలపెట్టిన మరో రెండు గ్యారంటీ హామీల ప్రారంభోత్సవ వేడుకకు మండలం నుండి 50 మంది మహిళలను చేవెళ్ల బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను మంగళవారం ప్రారంభ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుండి ప్రతి మండలం నుండి అధికారులు దగ్గర ఉండి ఐకెపి మహిళలను ఆర్టీసీ బస్సుల్లో చేవెళ్లలో నిర్వహించే బహిరంగ సభకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపిడిఓలు అనంత రావు, రవీందర్, తహసిల్దార్లు వెంకట్రావు, ప్రభాకర్ దగ్గరుండి జెండా ఊపి బస్సులను



భీంగల్‌రూరల్: సభకు వెళ్తున్న మహిళలు

తరలించారు.

**భీంగల్‌రూరల్**:మండలంలోని వివిధ గ్రామాల మహిళలు చేవెళ్ల లో జరిగిన సిఎం బహిరంగ సభకు తరలివెళ్లారు. మహిళ సంఘాల నేతలు మాట్లాడుతూ సి ఎం ఆమోదించిన ప్రతి పథకం సామాన్య ప్రజలకు అందుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ కార్యాలయాల సందర్శన

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మంగళవారం ప్రభుత్వ కార్యాలయాల సందర్శన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు బాలరాజు ఆధ్వర్యంలో విద్యార్థులు తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, గ్రామపంచాయతీ, భవిత, విద్యా వనరుల కేంద్రం, ఎస్బిఐ కార్యాలయాలను సందర్శన నిర్వహిస్తూ వాటి పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయంలో సేవలు ఎలా అందిస్తారో.. వాటిపై విద్యార్థులకు ఆయా శాఖ అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, శ్రావణి, సిఆర్‌పి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని ఎలాల వాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ జరిగినట్లు ప్రధానోపాధ్యాయులు గంగాధర్ తెలిపారు. ఒకటో తరగతి నుండి నాలుగో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందించిన బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరోజా దేవి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం లో పదవ తరగతి పరీక్షలకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ల ఓరియంటేషన్ ప్రోగ్రాం అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ వి దుర్గాప్రసాద్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. సమావేశంలో ఏసిజీఈ, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలి

• పిడిఎస్‌యూ, పివైఎల్



నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కామ్రేడ్ చంద్రశేఖర్ ఆజాద్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని పివైఎల్ జిల్లా అధ్యక్షులు వనమాల కృష్ణ, పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారావు రాజేశ్వర్ యువతకి విద్యార్థులకు పిలుపునిచ్చారు. చంద్రశేఖర్ ఆజాద్ 93వ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పిడిఎస్‌యూ, పివైఎల్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశాడని, తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని అన్నారు. నేడు దేశంలో ఫాసిజం పెరిగిపోయిందని , యూనివర్సిటీలను కాషాయీకరిస్తున్నారని, ఉపాధి అవకాశాలు లేక దేశంలో కొన్ని కోట్ల మంది నిరుద్యోగులు తయారయ్యారని తెలిపారు. బీజేపీ విద్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ఉపాధి అవకాశాల కోసం చంద్రశేఖర్ ఆజాద్ ఉద్యమ స్ఫూర్తి తో పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్ యూ, పివైఎల్ నాయకులు బండమీద నర్సన్న, భాస్కర్, మనోజ్, దేవిక, నిఖిల్, మోహన్, మురళి, సాయిలు పాల్గొన్నారు.

# వడ్డీ రాయితీని అందించలేని రాష్ట్ర ప్రభుత్వం

• ఎంపీ అరవింద్

నవతెలంగాణ-భీంగల్

మహిళా సంఘాలకు రుణాల రాయితీని అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైతున్నాయని నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కొమరం భీమ్ విజయ సంకల్పయాత్ర మంగళవారం భీంగల్ పట్టణ కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా బడా భీంగల్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 6300 కోట్ల రుణాలను మహిళలకు రుణాలను అందించి ఐదు శాతం వడ్డీ రాయితీని అందజేస్తుందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నాలుగు శాతం సబ్సిడీని మాత్రం ఇవ్వకుండా మొండి చేయి చూపిస్తు అధికారం కోసం వెంపర్లాడుతూ లేనిపోని హామీలు గుప్పిస్తూ వాటిని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కానీ మోడీ సర్కారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతుందని ఇందులో భాగంగానే 20వేల ఉజ్వల గ్యాస్ కనెక్షన్లతోపాటు ప్రధానమంత్రి సురక్ష యోజన ద్వారా 450 రూపాయలకు అన్ని వర్గాల ప్రజలకు 4 లక్షల రూపాయల బీమా, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల ఆరోగ్య భీమాను కల్పిస్తుందని అన్నారు. అలాగే 2300 కోట్లతో ముద్ర రుణాలను అందజేసే ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తుందన్నారు. దీంతోపాటు జిల్లాలో ఇప్పటివరకు 41 వేలమంది చిరు వ్యాపారులకు రుణాలు అందజేస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామన్నారు. మరోపక్క పసుపు బోర్డు తీసుకువచ్చి రైతులకు వెన్నుదన్నుగా నిలిచామని అందుకు నిదర్శనమే పసుపు ధర 14వేలకు చేరిందని తెలిపారు. మోడీ సర్కార్ కు పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, పల్లె గంగారెడ్డి, పెద్దల గంగారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి మల్కన్నగారి మోహన్, నాయకులు పాల్గొన్నారు.